జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 56 | హైదరాబాద్, డిసెంబరు 16 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## అమ్మాయిల పెళ్లి వయసు...

# 18 నుండి 21కి పెంపు

- అమ్మాయిల పెళ్లి వయసు పెంపు ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- బాల్య వివాహాల నిరోధక చట్టానికి సవరణ!
- ప్రస్తుత సమావేశాల్లోనే పార్లమెంటుకు బిల్లు?
- పెళ్లి వయసులోనూ సమానత్వం: జయా జైట్లీ



న్యూఢిల్లీ, డిసెంబరు 16: అమ్మాయిల వివాహానికి చట్టబద్ధమైన కనీస వయసును 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్త్రీ, పురుషుల వివాహ వయసులో సమానత్వం తీసుకొచ్చే ఈ ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపినట్టు అధికారవర్గాలు గురువారం వెల్లడించాయి. బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 సవరణ బిల్లును ప్రస్తుతం కొనసాగుతున్న శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. 'పర్సనల్ లా' ఉన్న వివిధ కులాల్లోనూ స్త్రీ, పురుషుల వివాహ వయసులో సమానత్వం ఉండేలా తగిన సవరణలు ఈ బిల్లులో తీసుకురానున్నట్టు తెలిపాయి. ప్రస్తుతం కనీస వివాహ వయసు అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలుగా ఉంది. అమ్మాయిల వివాహ కనీస వయసు ఎంత ఉండాలో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని ఏడాది క్రితమే ప్రధాని మోదీ చెప్పారు. సమతా పార్టీ మాజీ అధ్యక్షురాలు జయా జైట్లీ నేతృత్వంలోని నలుగురు సభ్యుల టాస్క్ ఫోర్స్ కమిటీ చేసిన సిఫారసుల (మిగతా 5లో..)

# హరితహారానికి 'హరిత నిధి'

- వివిధ వర్గాల నుంచి నిధుల సేకరణ
- రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు వినియోగం
- హరితనిధి నిర్వహణకు రాష్ట్ర స్థాయి కమిటీ
- అటవీశాఖ మంత్రి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- నిధి విధివిధానాలు ఖరారు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబరు 16: రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వం.. దీని అమలు కోసం 'తెలంగాణ హరిత నిధి (గ్రీన్ ఫండ్)'ని ఏర్పాటు చేసింది. ఈ నిధిని సమర్థంగా వినియోగించేందుకు అటవీమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి కమిటీని నియమించింది. ఈ మేరకు అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీకి అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వైస్ చైర్‌పర్సన్‌గా, పీసీసీఎఫ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. సోషల్ ఫారెస్ట్రీ, కాంపా విభాగ పీసీసీఎఫలు, అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ, ఆర్థిక శాఖ కార్యదర్శి కమిటీ సభ్యులుగా ఉంటారు. సభ్యుల సంఖ్యను పెంచుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.




హరితహారం అమలుకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర వర్గాల నుంచి విరాళాలు సేకరించి.. తెలంగాణ హరిత నిధిని ఏర్పాటు చేస్తామని ఈ ఏడాది అక్టోబరులో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం హరిత నిధి ఏర్పాటుతోపాటు దాని నిర్వహణకు విధివిధానాలు ఖరారు చేసింది. తెలంగాణ హరిత నిధి పేరుతో పీసీసీఎఫ్ బ్యాంక్ ఖాతాను తెరవాలని సూచించింది. ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి నిధుల సేకరణకు సంబంధించి ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తుందని తెలిపింది.

పచ్చదనం పెంచేందుకు!

రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు హరిత నిధిని (మిగతా 5లో..)

## అధినేత అడుగుజాడల్లో..

# కేటీఆర్ కార్యాచరణ

### పార్టీ పటిష్టత.. సంస్థాగత నిర్మాణంలో కీలక భూమిక.. కార్యకర్తలకు బీమా ధీమా

### టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి కేటీఆర్‌కు నేటితో మూడేండ్లు పూర్తి



హైదరాబాద్, డిసెంబర్ 16: సమకాలీన రాజకీయాల్లో ఆయనది విలక్షణత. విషయ పరిజ్ఞానంలో ఆయనకు ఆయనే సాటి. వాక్పటిమ, భావ వ్యక్తీకరణలో తండ్రికితగ్గ తనయుడు. ఆయనే టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు. టీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చాక పార్టీ సీఎం కేసీఆర్ పూర్తికాలం అధికార కార్యకలాపాల్లో తలమునకలయ్యారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేయటం, అధినేత ఆదేశాలను శ్రేణుల్లోకి తీసుకెళ్లటం కోసం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి కేటీఆర్‌ను నియమించారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించి నేటికి సరిగ్గా మూడేండ్లు. ఈ ప్రయాణంలో ఒకవైపు పార్టీ బాధ్యతలు, మరోవైపు పాలనలో మంత్రిగా కర్తవ్య నిర్వహణలో తనదైన ముద్ర వేశారు. సీఎం కేసీఆర్ వ్యూహారచనకు కార్యరూపం ఇవ్వడంలో అనుసరణీయమైన పాత్ర పోషించారు. ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక, వారి గెలుపు కోసం (మిగతా 5లో..)

## రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

(వివరాలు 5లో..)

# విజయ్ దివస్

- పాక్‌పై విజయానికి 50 ఏండ్లు పూర్తి
- జవాన్ల త్యాగాలను స్మరించుకొన్న దేశం
- యుద్ధ స్మారకం వద్ద మోదీ నివాళి
- బంగ్లా విజయోత్సవాల్లో కోవింద్
- పరేడ్‌లో పాల్గొన్న భారత సైన్యం
- ఆ యుద్ధం సువర్ణాధ్యాయం: రాజ్‌నాథ్




న్యూఢిల్లీ, డిసెంబర్ 16: పాకిస్థాన్‌పై భారత్ విజయానికి, బంగ్లాదేశ్ అవతరణకు గురువారంతో 50 ఏండ్లు నిండాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్రం పలు కార్యక్రమాలు నిర్వహించింది. 'స్వర్ణిమ్ విజయ్ దివస్' పేరుతో వేడుకలు నిర్వహించింది. నాటి యుద్ధం లో సైనికుల త్యాగాలను, పోరాట వీరులను దేశం గుర్తు చేసుకొన్నది. అమరులైనవారికి ప్రజలు నివాళులు అర్పించారు. (మిగతా 5లో..)



## రాష్ట్ర నిధులతోనే కాళేశ్వరం

హైదరాబాద్, డిసెంబర్ 16 : ప్రతిష్ఠాత్మక బహుళదశల ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తన సొంత వనరులతోనే నిర్మిస్తున్నదని కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ లోక్‌సభలో వెల్లడించారు. నిర్మాణ పనులకు ఆన్‌లైన్ టెండర్ విధానాన్ని అనుసరించిందని చెప్పారు. గురువారం కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. కాళేశ్వరానికి అనుమతులున్నాయా? ఎంత ఖర్చు చేశారు? ప్రాజెక్ట ద్వారా కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై అడిగిన ప్రశ్నకు షెకావత్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జల్‌శక్తి శాఖలోని సాగునీరు, వరద నియంత్రణ, బహుళార్థ సాధక ప్రాజెక్టుల సలహా కమిటీ.. కాళేశ్వరం ప్రాజెక్టును ఆమోదించిందని పేర్కొన్నారు. కాళేశ్వరం (మిగతా 5లో..)



## ఎర్రుపాలెం మండలం లో శుక్రవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



ఎర్రుపాలెం డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం లో మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఎర్రుపాలెం మండలం లో పర్యటన కలదు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ, ఎంపీపీ, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ చైర్మన్ లు,మండలం అధ్యక్షులు, మాజీ మండలం అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మండల నాయుకులు, జిల్లా, మండలం, గ్రామ రైతు కమిటీ నాయుకులు, గ్రామ అధ్యక్షులు, మండలం కమిటీ నాయకులు, మాజీ కమిటీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అందరు పాల్గొని శీనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

## విజయ్ దివస్ సందర్భంగా అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు




కోరుట్ల,డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి):బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో విజయ్ దివస్ సందర్భంగా కోరుట్ల లోని కార్గిల్ చౌక్ వద్ద 1971 లో 13 రోజుల పాటు జరిగిన భారత్-పాకిస్తాన్ యుద్ధంలో అమరుల వీర జవాన్ లకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్, జిల్లా కార్యదర్శి శీలం వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోలుమురి రాజమురళి, కౌన్సిలర్ మడవేణి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బింగి వెంకటేష్, కంఠం ఉదయ్ అసెంబ్లీ ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ ఇట్యాల నవీన్, బీజెవైఎం పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ప్రవీణ్ సింగ్, జిల్లా కార్యదర్శి సడిగే మహేష్, సీనియర్ నాయకులు రంజిత్ రావు, ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షుడు గోనెల రాజశేఖర్, రగంశెట్టి సాయి కృష్ణ, కసుల వంశీ, కంఠం శ్రీనివాస్, కార్యదర్శి సిరిమల్ల ప్రమోద్, ఐటీ సెల్ మచ్చ సాయి కృష్ణ, పసుల శ్రీకాంత్, విక్రమ్, పెండం రమేష్, నరేష్, శేఖర్, అశోక్ లు పాల్గొన్నారు.

## బనిగండ్లపాడు గ్రామంలో సెమీ క్రిస్టమస్ వేడుకలో పాల్గొన్న డా.కోట రాంబాబు



ఎర్రుపాలెం డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో కారుణ్య మందిరం వారు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు పాల్గొన్నారు. డా.కోట రాంబాబు గారు మాట్లాడుతూ... సెమీ క్రిస్టమస్ సంధర్భంగా అందరికీ ఆ యేసుప్రభు దీవెనలు ఉండాలని, అందరూ కూడా ఆ ప్రభు మార్గంలో నడవాలని అన్నారు. ఈ సందర్భంగా సంగస్తులు అందరికీ సెమీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన చీరలను పేద మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ సీమోను, జాన్ వెస్లీ, సంగస్తులు తదితరులు పాల్గొన్నారు...

## దీనశరణ్య సంస్థ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన



సికింద్రాబాద్, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి:సికింద్రాబాద్ లోని మహబూబ్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు సివిల్స్, గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన కార్యక్రమం దీనశరణ్య సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జెస్వాల్ సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్దంగా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగములో అయినా ముందుగా చేరి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు చింతల సాయి బాబా మాట్లాడుతూ సివిల్స్ పోటీ పరీక్షలకు ప్రభుత్వం నిర్వహించే స్టడీ సర్కిల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఏసీపీ బీ రమేష్, హైకోర్టు న్యాయవాదులు గ్లోరీ ఆనంద, సంపత్ కుమార్, రాజు, మోటివేటర్ దాసి శంకర్, నాయకులు వెంకటేశ్వర్లు, సురేశ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి..




మధిర, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శ్రీనిధి డిగ్రీ కళాశాల చైర్మన్ వై అనిల్ కుమార్ నెహ్రూ కరస్పాండెంట్ బి అంజన బాబు పేర్కొన్నారు గురువారం రెడ్డి కళ్యాణ మండపం లో శ్రీనిధి డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలుకుతూ పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రమేష్ సత్యనారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు...

# సిపిఎం పార్టీ లో పెంట్యాల మల్లయ్య సేవలు మరువలేనివి



బోనకల్, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో సిపిఎం మాజీ శాఖ కార్యదర్శి మల్లయ్య సంతాప సభ కృష్ణాజిల్లా వత్సవాయి సిపిఎం మాజీ మండల కార్యదర్శి మండెపూడి చంద్రశేఖర అధ్యక్షతన గురువారం జరిగింది. తొలుత మల్లయ్య చిత్రపటానికి పోతినేని సుదర్శన్ రావు ఆంధ్ర ప్రదేశ్లోనే కృష్ణాజిల్లా సిపిఎం కార్య దర్శి వర్గ సభ్యులు యన్ సి హెచ్ శ్రీనివాసరావు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వర రావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మల్లయ్య ఆంధ్రప్రదేశ్లోనే కృష్ణాజిల్లా వత్సవాయి మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన వారని అక్కడ అ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ప్రజా సమస్యలపై జరిగిన అనేక పోరాటాలలో పాల్గొని జైలు జీవితం కూడా గడిపారని అన్నారు. జీవితాంతం పేద ప్రజల సమస్యల కోసం, నమ్ముకున్న పార్టీ కోసం పని చేశారని కొనియాడారు. 20 సంవత్సరాల క్రితం బోనకల్ మండలం జానకీ పురం గ్రామం వచ్చి స్థిరపడ్డారని అన్నారు. జానకిపురం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా మూడు సార్లు పని చేశారన్నారు. బోనకల్ మండలం కమ్యూనిస్టుల పోరాటాల పురిటిగడ్డ అని ఆ పోరాటాల పురిటి గడ్డ పై జరిగిన అనేక పోరాటాలలో మల్లయ్య కార్యకర్తగా పాల్గొన్నాడని కొనియాడారు. తన ఇంట్లో నిత్యం సిపిఎం జెండా కర్రతో ఉంటుందని సిపిఎం పిలుపు ఇవ్వగానే ఆ సిపిఎం జెండా పట్టుకొని కార్యక్రమాలలో పాల్గొంటారని, అంతటి పోరాట యోధులు మల్లయ్య అని కొనియాడారు. మల్లయ్య కృష్ణా జిల్లా జగ్గయ్యపేట డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన కాలంలో జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నాడని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాల కోసం ఢిల్లీ నడిబొడ్డున రైతులు పోరాటం చేస్తుంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు స్వయంగా కారు నడుపుతూ రైతుల పైకి ఫోనిచ్చి రైతుల ప్రాణాలు తీశాడని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పోరాటాలలో సిపిఎం శ్రేణులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశం లోకి కొత్తగా ప్రవేశించిన ఒమిక్రాన్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం అంటే ముళ్ళ బాట మీద ప్రయాణం చేయడమేనని ఆ విధంగా పెంట్యాల మల్లయ్య పనిచేశారని ఆంధ్రప్రదేశ్లోని సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యన్ సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన సమయంలో మల్లయ్య అనేక పోరాటాలలో పాల్గొని యువతకు, పార్టీకి మార్గదర్శిగా పని చేశారని కొనియాడారు. ప్రజలకు సిపిఎం పార్టీ మాత్రమే అండగా ఉంటుందని అందుకోసమే తాను పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతున్నాని మల్లయ్య చెప్పేవారని గుర్తు చేశారు. మల్లయ్య ఒక మిలిటెంట్ లాగా పనిచేశాడని కొనియాడారు. సిపిఎం పార్టీకి ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమన్నారు. ఎర్ర జెండా అభివృద్ధి కోసం నిరంతరం మల్లయ్య తన జీవితాంతం పనిచేశారని, ఆయన జీవితం కమ్యూనిస్టు శ్రేణులు ఆదర్శంగా తీసుకొని పని చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో పొన్నం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా జగ్గయ్యపేట సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి చిరుమామిళ్ళ హనుమంతరావు ,సిపిఎం వత్సవాయి మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ ,జగ్గయ్య పేట డివిజన్ నాయకులు నెల్లూరు మాధవరావు, తమ్మినేని రాంబాబు ,పెద్ద బీరవల్లి సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ ,సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు గూగుల్ లోతు నరేష్, పెదప్రోలు కోటేశ్వరరావు, కిలారి సురేష్, చిట్టి మోదు నాగేశ్వరరావు, సిపిఎం జానకిపురం శాఖ కార్యదర్శి కుక్కల కోటేశ్వరరావు, సిపిఎం మధిర పట్టణ మాజీ కార్యదర్శి పాపినేని రామనర్సయ్య ,సిపిఎం జానకిపురం మాజీ శాఖ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఎం మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల శాఖా కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల బాద్యులు కృష్ణాజిల్లా జగ్గయ్య పేట డివిజన్, వత్సవాయి సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ముందంజ



కాగజ్ నగర్ డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: ఒకేషనల్ గ్రూపుల్లో 60% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అన్ని గ్రూపుల్లో 58% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మూడవ స్థానంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఉత్తీర్ణత సాధించినట్లు శ్రీధర్ సుమన్ తెలిపారు.ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఒకేషనల్ గ్రూపులో ప్రథమ స్థానంలో, అన్ని గ్రూపుల్లో మూడవస్థానం (58%)లో ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటించిన ఫలితాల ప్రకారం జనరల్ విద్యార్థులు 4326 కు గాను 2483 మంది ఉత్తీర్ణులయ్యారు(57%), ఒకేషనల్ 882 మంది విద్యార్థులకు 531 ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 5208 మందికి 3014 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జనరల్ మరియు ఒకేషనల్ గ్రూపుల్లో 58% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్ నగర్ లో చదువుతున్న జెల్లా అమన్ (466/470) మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచాడు. జిల్లా టాపర్ జెల్లా అమన్ తండ్రి యాదగిరి ప్రభుత్వ జూ.కళాశాల కాగజ్ నగర్ లో గణిత అధ్యాపకుడిగా పనిచేయుచున్నాడు.

## కలెక్టర్ ను కలిసిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..



తల్లాడ, డిసెంబర్ 15 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ఉన్న దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ కు తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల వినతి పత్రాన్ని అందించారు. బుధవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి విన్నవించారు. గ్రామంలోని హరిజనవాడలో 120 కుటుంబాలవారు ఇళ్ల స్థలాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. పేదలు వాళ్ల తల్లిదండ్రులు, తాతలు నివసించిన గృహాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. 40 ఏళ్ల క్రితం స్థలాలు ఇవ్వడంతో ప్రస్తుతం పెరిగిన జనాభా కారణంగా ఒకే కుటుంబంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్నారని తెలిపారు. దీంతో గ్రామంలోని పక్కనే ఖాళీగా ఉన్న స్థలాన్ని ఆ పేదలకు ఇచ్చి దళితులకు ఆసరాగా ఉండాలని విన్నవించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కలెక్టర్ కు పలు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ పేదలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు జడ్పీటీసీ ప్రమీల తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బసవతారక నగర్ వాసులను పరామర్శించిన హుజురాబాద్ శాసన సభ్యులు ఈటేల రాజేందర్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లోని బసవతారక నగరవాసులను గురువారం హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ , మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ , బిజెపి రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్, ఉద్యమ నాయకులు విఠల్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి పరామర్శించడం జరిగింది. హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ,వీళ్ళని తరిమే హక్కు నీకు లేదు ఎవరికీ లేదు కెసిఆర్ ఖబడ్దార్ ఈ పెదవాళ్ళ ఉసురుపోసుకుంటున్న నిన్ను నీ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చే రోజు దగ్గరలోనే ఉంది. కార్పొరేషన్ ఎన్నికల్లో కడియం శ్రీహరి నువ్వు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు మొండిచెయ్యి చుపించావ్ ..ఇక్కడ ఎం ఎల్ ఏ కి గుడిసల్లో ఉండే ప్రజల గోడు పట్టదా..! , తెరాస వాళ్ళు ఎన్నికల సమయం లో ధర్మం ,న్యాయం , నీతి , నిజాయితి అంటారు ..ఇప్పుడేమో పేదలను రోడ్డున పడేస్తుంటే ఎం చేస్తున్నారు ..ఈ ప్రభుత్వ పెద్దలు ఎం చేస్తున్నారు అని అన్నారు. అనంతరం మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నేను శాసనసభ్యుడిగా ఉన్నపుడు వీళ్ళకి కరెంట్ లైన్, గుడిసె లు వేయించడం జరిగింది. ఇన్ని రోజులు మీరు వీళ్ళను ఒట్లుగానే చూసి రాజకీయ పబ్బం గడిపి నిరుపేదలను రోడ్డు కు లాగిన తీరు ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు .. వీళ్ళకు నేన్నున్న అని భరోసా కల్పించారు . అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నివాసముంటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటు హక్కును ఇదే అడ్రస్ మీద కలిగి ఉన్న స్థానికుల ఇళ్లను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా ధ్వంసం చేయటం అమానుషమైన చర్య అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు విఠల్ మాట్లాడుతూ ఈ టీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు మాత్రం 159, 166 జి.ఓ లు వర్తిస్తాయి..గరిబోళ్ళకు మాత్రం వర్తించవని, వీళ్ళకి కనీసం నివసించే హక్కు కూడా లేకుండా కాలరాస్తున్న ఈ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరి నశించాలి .. ఇక్కడ ఎం ఎల్ ఏ గాంధీ ఇతను గరిబోళ్ళ పొట్టకొట్టి కేవలం డబ్బున్న వాళ్లకు ..వాళ్ళ పార్టీ నాయకులకు లాబీయింగ్ చేస్తున్న ప్రముఖ లాబీయిస్ట్..! ఇతను గరిబోళ్ళ దగ్గరకు రాడు అంట ఇతని దగ్గరికే వాళ్ళు వెళ్ళాలి ..వెళ్తే వాళ్ళకి డబ్బులు ఎర చూపి వీళ్ళను ఇక్కడి నుంచి వెల్లగొట్టే ప్రయత్నం చేస్తున్న ఇతనిని రాజకీయాల నుండి తరికొట్టే రోజు దగ్గరలోనే ఉంది అని అన్నారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పేద ప్రజలు చేస్తున్న పోరాటానికి మేము అన్నివేళలా అందుబాటులో ఉండి ఈ పేదలకు న్యాయం జరిగే వరకు పొరడతాం అని అన్నారు.. వీళ్లకు తక్షణమే ఈ కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం కల్పిస్తూ వీరికి ఉన్నచోటనే ఇళ్ల పట్టాలను కేటాయించాలి లేదా డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసే వరకూ భారతీయ జనతా పార్టీ ఈ నిరుపేదలకు అండగా ఉంటూ న్యాయపోరాటం చేస్తుందని అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తాతా మధును సన్మానించిన ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం..



తల్లాడ, డిసెంబర్ 15 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ: ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో 247 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన తాతా మధుసూదన్ రావును బిల్లు పాడు ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం మరియు ఖమ్మం జిల్లా నాయకుడు జక్కంపూడి వీరభద్రరావు సన్మానించారు.బుధ వారం ఖమ్మంలో ఆయన గెలుపొందిన సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో తాతా మధును శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు జక్కంపూడి వీరభద్రరావు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు ఇంజ%శీ% కృష్ణార్జున రావు,ఉన్నారు.

## కాటాను అందించిన మాజీ సర్పంచ్ మువ్వా దర్గమ్మ..



తల్లాడ, డిసెంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మువ్వా దర్గమ్మ వడ్ల కూలీల ముఠాకు తూనికల కాటాను గురువారం అందించారు. మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నారయబంజర గ్రామానికి చెందిన వడ్ల కాటాలు వేసే ముఠా తమకు కాటా లేక ఇబ్బందులు పడుతున్నామని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన దర్గమ్మ వారికి సుమారు 10 వేల విలువచేసే కాటాను ఉచితంగా అందించారు. ఈ కాటాను గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనివారికి కాటాను అందించిన దర్గమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరావు, మువ్వా రోశయ్య, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు మీర్జా మహబూబ్, ముఠా మేస్త్రి, కూలీలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీ పొంగులేటి..



తల్లాడ, డిసెంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): తల్లాడకు చెందిన వాకదాని లక్ష్మయ్య, పద్మావతిల కుమార్తె ఉదయశ్రీ ఓణీల అలంకరణ వేడుక గురువారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందించారు. అనంతరం నారాయణపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ మువ్వా విజయ్ బాబు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్,వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, టిఆర్ఎస్ మండల నాయకులు గొడుగు నూరి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ యువజన నాయకులు పోట్టేటి బ్రహ్మారెడ్డి, పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన మధిర విద్యార్థినులు

మధిర, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నాడు విడుదలైన తెలంగాణ ఫస్ట్ ఇయర్ పరీక్షల ఫలితాలలో ఖమ్మం జిల్లా మధిర పట్టణ సుశీల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో తిరుగులేని ర్యాంకులు సాధించడం జరిగింది.ఎంపిసి విభాగంలో కనపర్తి సాహితి 466/470,మైలవరపు రిత్విక 463/470,మేడేపల్లి ప్రణీత 463/470, పంతంగి సాయి వర్షిత 461/470,స్వర్గం శరణ్య 461/470,షేక్ నౌషీన్ 461/470సాధించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ బూసా కోటేశ్వరరావు,కొలగాని ప్రసాద్,శ్రీనివాసరావు,ప్రిన్సిపల్ నరసింహారావు,ఏఓ హరినాథ్, ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## హెచ్ ఈ ఎం ఎం మజ్దూర్‌లకు ప్రమోషన్స్ ఇవ్వాలి

**బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మల్రాజ్ శ్రీనివాసరావు**


బెల్లంపల్లి: డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఉపరితల గని లో పనిచేస్తున్న అర్హత కలిగిన హెచ్ ఈ ఎం ఎం మజ్దూర్ లకు ప్రమోషన్లు ఇవ్వాలని బెల్లంపల్లి ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు స్థానిక జి ఎం సంజీవరెడ్డికి గురువారం నాడు తన కార్యాలయంలో కలిసి మెమోరాండం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా పరిధిలో 20 మంది కార్మికులకు ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించి కేవలం నలుగురికి మాత్రమే ఇచ్చారని మిగతా వారికి పని దినాలు తక్కువగా ఉన్నాయని, ఇతర ఏరియాల నుండి సర్ఫేస్ బదిలీ వర్కర్ గా వచ్చారని వారి వేతనాలు నుండి బేసిక్ కూడా కట్ చేశారని, అలాంటివారికి హెచ్ ఈ ఎం ఎం మజ్దూర్ గా ప్రమోషన్ ఇచ్చినట్లయితే వారికి న్యాయం చేసిన వార మౌతామని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.గతంలో ఉన్న అధికారులు వచ్చే సంవత్సరం ఇస్తామని ఇవ్వలేదని కానీ ఈ సంవత్సరం ఆ పోస్ట్ లే ప్రకటించలేదని, ఏపీ గ్రీజర్ లేదా హెల్పర్ పోస్ట్ కు ఫీడర్ పోస్ట్ అయినా హెచ్ ఈ ఎం ఎం మజ్దూర్ పోస్టులను ప్రకటించి అర్హత కలవారికి ప్రమోషన్ ఉత్తర్వులు ఇవ్వాలని లేనట్లయితే ఏపీ గ్రీజర్ హెల్పర్ పోస్టులను ప్రకటించాలని అప్పుడు అర్హతగల వారికి ఎచ్ ఈ ఎం ఎం లకు మజ్దూర్ ప్రమోషన్ లు లభిస్తాయని వెంటనే ఈ విజ్ఞప్తిని పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు తో పాటు చర్చల కమిటీ ప్రతినిధి కోగిలాల రవీందర్, పలువురు

## స్వచ్ఛ సర్వేక్షన్ తడి చెత్త పొడి చెత్త మార్చడం కోసం అవగాహన కల్పించిన చైర్మన్ కప్పరి స్రవంతి చందు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి :లిస్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగంగా తడి చెత్త పొడి చెత్త ఎరువుగా మార్చడం పై ప్రజలకు అవగాహన కల్పించిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోనీ 10 వార్డు ఖానాపూర్ గ్రామం లో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ఎరువుగా మార్చడం పై అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం గురించి వివరిస్తూ మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు , మరియు కమిషనర్ మొహమ్మద్ యూసఫ్, వార్డు కౌన్సిలర్ శంకరయ్య మరియు ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ



బెల్లంపల్లి: డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మండలం లోని బట్వానపల్లి లో ఏర్పాటుచేసిన కోవిడ్-19 వాక్సినేషన్ కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గోమాస శ్రీనివాస్ గురువారం నాడు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు వందకు వందశాతం వ్యాక్సిన్ వేయించేలా ప్రజలకు వివరించి వ్యాక్సినేషన్ చేయించాలని అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ఆయన తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ తో పాటు తెరాస నాయకులు గోనె శేఖర్, గోమాస వినోద్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.అధికారులు పాల్గొన్నారు.

## మహోనీయ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం ఏర్పాటు




ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 16 ప్రజా పాలన ప్రతినిధి :మహోనియా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించు కున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుమాదగోని జంగయ్య గౌడ్మంచాల మండలం అరుట్ల గ్రామంలో మన్నేగూడ లో ఉన్న మహోనియా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించు కున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా అనుకోకుండా ప్రమాదాలు జరిగితే పెద్ద గాయాలు అయిన ఎవరికైనా గుండె నొప్పి వచ్చిన అత్యవసరం గా వైద్యం కోసం హైదరాబాద్ నగరానికి వెళ్ళాలి ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా మనకు అతి దగ్గరలో 25కిలో మీటర్ల దూరంలో మన్నెగూడా లో అన్ని వైద్య పరీక్షల పరికరాల తో అన్ని వసతులతో నిర్మించిన మహోనియా హాస్పిటల్ ఉండటం చాలా సంతోషం అన్నారుఈ కార్యక్రమంలోకొంగరి విష్ణు వర్ధన్ రెడ్డి అరుట్ల గ్రామ సర్పంచ్ చీరాల రమేష్ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ఎంపీటీసీ హాస్పిటల్ సిబ్బంది యం డి. పార్థ్ రెడ్డి డాక్టర్. సతీష్, డాక్టర్ కీర్తి,ఉచిత క్యాంప్ ఇంఛార్జిమిద్దె రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజాపాలన : ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న "గాలి పోచమ్మ" దేవాలయం భూమి పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లిఅధికారులు సమయపాలన పాటించాలి :

గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్లి ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) కార్యాలయం మరియు మండల వ్యవసాయ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అధికారుల పనితీరు మరింత మెరుగు పడాలన్నారు. అధికారులు సమయానికి కార్యాలయాలకు చేరుకొని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు కొంత మంది చాలా బాగా పని చేస్తున్నారని అలాగే మరికొంత మంది మాత్రం పని తీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. లిధారూర్ మండలం మైలారం గ్రామపంచాయతీ పరిధిలో వేలాడుతున్న కరెంటు తీగల సమస్య వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దృష్టికి రావడంతో వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం సమస్యను విద్యుత్ అధికారులు పరిష్కరించారు.

## భారత్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శ్రమదానం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి.గురువారము రోజు కప్ప పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో మండల్ పరిషత్ పాఠశాల యందు గౌరవ సర్పంచ్ అధ్యక్షతన భారత్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే ఎన్ ఎస్ ఎస్ ( శ్రమదానం) క్రింద పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలు తొలగించడం,



మరియు మొక్కలు నాటే కార్యక్రమం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధికారి శ్రీ ఐజయ్య మాట్లాడుతూ జల శక్తి అభియాన్ కింద ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా , నీటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని వర్షపు నీటిని భూమి లోకి చేరే విధంగా చూడవలసిందిగా బాధ్యత ఉన్నదని మనందరి పైన ఉన్నదని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి %ఎ%. మహేష్ బాబు మాట్లాడుతూ జల శక్తి అభియాన్ ద్వారా నీటిని సంరక్షించుకునే పద్ధతులను తెలియజేసినారు. ఈ జల శక్తి అభియాన్ ముఖ్య ఉదేశ్యం వర్షపు నీటిని వడిసి పట్టి మరియు వడిసి పట్టిన వర్షపునీటిని ఎలా భూమిలోకి ఇంకింప చేయాలి మరియు భూగర్భజలాలును పెంపొందించుటకు ప్రణాళికలు చేపట్టుట. మన మండలాలలో జల శక్తి అభియాన్ క్రింద ఇప్పటివరకు ప్లాంటేషన్ పనులు మాత్రమే చేపట్టుతున్నాము అవి అవెన్యూ, పల్లెప్రకృతివానలు,కమ్యూనిటీ ప్లాంటేషన్స్ మాత్రమే చెయ్యడం జరిగింది. ఇకనుంచి మన గ్రామ పంచాయతీ లలో భూగర్భజలాలు పెంపొందించే పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ముఖ్య ఉదేశ్యం. కావున జల శక్తి అభియాన్ లో చేపట్టే పనులు ఫారం పాండ్స్, వ్యక్తిగత ఇంకుడు గుంతలు(మేజిక్ సోక్ పిట్స్),సామూహిక ఇంకుడు గుంతలు(కమ్యూనిటీ సోక్ పిట్),రైతు పొలాలు వద్ద ఎర్త్ ఆన్ బండింగ్, మట్టికట్టలు వెయ్యడం,చెక్ డ్యామ్, నీటిపారుదల కాలువల పూడికతీత వంటి పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ యొక్క ముఖ్య ఉదేశ్యం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హంస అమ్మ భారత్ కాలేజ్ యాజమాన్యం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామచంద్ర మరియు విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి విక్రం గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకెపి సీసీ చంద్రిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వివో ఏలుమరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒకే కాలేజీ.. పరీక్షల కోసం రెండు జాబితాలు!

**కారణం తెలపాలని నల్లగొండ డీఎంహెచ్ఓకు హైకోర్టు ఆదేశాలు**

హైదరాబాద్, డిసెంబరు 16 : మొదటి సంవత్సరం పరీక్షలకు అనుమతి కోసం ఒకే నర్సింగ్ కాలేజీ నుంచి రెండు వేర్వేరు విద్యార్థుల జాబితాలను వైద్య, ఆరోగ్య శాఖకు అనుమతి కోసం పంపడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఈ వ్యత్యాసాలకు గల కారణాలను వివరించాలని నల్లగొండ డీఎంహెచ్‌వోకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. నర్సింగ్ డిగ్రీ కోర్సు (జీఎన్ఎం)లో చేరిన తమకు మొదటి సంవత్సరం హాల్‌టికెట్లు జారీ చేసేలా ఆదేశించాలని కోరుతూ నల్లగొండలోని శ్రీనివాస నర్సింగ్ స్కూల్‌కు చెందిన వర్కాల సౌమ్య, మరో 59 మంది విద్యార్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పరీక్షలు రాయకపోతే విద్యా సంవత్సరం కోల్పోయే ప్రమాదం ఉన్నందున హాల్‌టికెట్లు జారీ చేసేలా వైద్య, ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది బీమపాక నగేశ్ వాదనలు వినిపిస్తూ.. ఇదే కాలేజీ నుంచి ఇప్పటికే 60 మంది విద్యార్థుల జాబితా వచ్చిందని.. సదరు జాబితాకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. కాలేజీలో అంతర్గత సమస్యల వల్ల రెండు వేర్వేరు విద్యార్థుల జాబితాలను పంపారని పేర్కొన్నారు. రెండు జాబితాలను పరిశీలించిన ధర్మాసనం.. ఈ జాబితాలు ఇలా రావడానికి గల కారణాలను వివరించాలని నల్లగొండ డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది.

## పిలిస్తే పలికే యాదన్న..అందరివాడు



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజాపాలన : శుభోదయం కార్యక్రమంతో దీర్ఘకాలంగా అపరిష్కృత సమస్యలు పరిష్కారం అవుతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని నవాబుపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి అన్నారు. గురువారం ఆయన ప్రజాపాలన బ్యూరో రిపోర్టర్ తో మాట్లాడుతూ గ్రామ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు మంచి పనులు చేస్తే ఓర్వలేకనే పనిగట్టుకుని విమర్శించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా తెలుసుకుంటూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నా ఎమ్మెల్యేపై ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఏ ఒక్క ఎమ్మెల్యే చేయలేని పనులు యాదయ్య హయాంలో జరిగాయని అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన దెప్పిపొడిచారు.

## ఉప్పల్ సర్కిల్లో రూ 564.50 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ ఆధునీకరణ



మేడిపల్లి, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ, రామంతపూర్ ,చిల్కానగర్ ,ఉప్పల్ డివిజన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ పనుల భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి , జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొని కార్పొరేటర్లు చైతన్య హరీష్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శ్రీ వాణి వెంకటరావు ,రజిత పరమేశ్వర్ రెడ్డిలతో కలిసి దాదాపు 564.50 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, సూపర్నెంట్ ఆఫ్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, అసిస్టెంట్ ఇంజనీర్లు కీర్తి, విగ్నేశ్వరి, రాజకుమార్ , వసంత, మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి ,గరిక సుధాకర్, డివిజన్ల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి వి చారి, పల్లె నర్సింగ్ రావు, ఎండీ ముస్తాక్, వేముల సంతోష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన ప్రాజెక్ట్



ఎర్రుపాలెం డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధి లోని మీనవోలు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కే మహేష్ అనే విద్యార్థి పర్యవేక్షకులు వి వెంకటరమణ సారథ్యంలో రూపొందించిన వికలాంగులకు సంబంధించి కార్ డ్రైవింగ్ సిస్టం (కార్ డ్రైవింగ్ సిస్టం ఫర్ ఫిజికల్లీ చాలెన్జ్) అనే ప్రాజెక్ట్ "ఇన్ స్పైర్ సైన్స్" ప్రోగ్రాంలోజిల్లా స్థాయిలో స్థానం సాధించి ప్రస్తుతం రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా గా విద్యార్థి మహేష్ కు, గైడ్ వెంకటరమణకు అభినందనలు తెలియజేశారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
MASTER KEY TV NEWS FOR EQUALITY
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 17, డిసెంబరు 2021

# మోదీ సాక్షిగా అవినీతి రాజ్యం!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ఏడేళ్ల పాలనలో అవినీతి తగ్గిందా, పెరిగిందా లేక యథాతథంగా ఉందా? ఇదొక ఆసక్తిదాయక ప్రశ్న, సందేహం లేదు. ఎందుకంటే ప్రధాని మోదీ 2014లో తన మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'నా ఖావూంగా, నా ఖానే దూంగా' (నేను లంచం తీసుకోను, మరెవ్వరినీ తీసుకోనివ్వను) అని ఉద్ఘాటించారు. కొత్త ప్రధానమంత్రి ధర్మ ఘోష తమకొక మేలుకొలుపు సందేశం అని నాడు జాతి భావించింది. సరే, అదే మాట ఇప్పుడు కర్ణాటక లోని కాంట్రాక్టర్లకు చెప్పండి (అన్నట్టు, కర్ణాటక కాంట్రాక్టర్ల సంఘం ఇటీవల ప్రధానమంత్రి కార్యాలయానికి ఒక లేఖ రాసింది. బెంగలూరులో ప్రభుత్వం తరపున చేపట్టే వివిధ నిర్మాణాల పనులను ప్రారంభించక ముందే తమ టెండర్ విలువలో 25 నుంచి 30 శాతం మేరకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు చెల్లించి తీరాలని, అలాగే పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను ఆమోదింప చేసుకొనేందుకు మరో ఐదు శాతం చెల్లించడం అనివార్యమవుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు). లేదా, గోవాలోని ప్రభుత్వ ఉద్యోగులతో మోదీ ఉద్ఘోషించిన అవినీతి వ్యతిరేక నినాదం గురించి ప్రస్తావించండి (గోవా ప్రభుత్వ వ్యవస్థలోని ఏ విభాగంలలోనైనా సరే ప్రతి నియామకానికి రూ.25 నుంచి 30 లక్షల దాకా లంచంగా ఇవ్వాలసివస్తుందని పాలక బీజేపీ ఎమ్మెల్యే ఒకరు పిడబ్ల్యుడి మంత్రిపై ఆరోపణ చేశారు). మరీ ముఖ్యంగా మహారాష్ట్ర పోలీసు అధికారులనూ అడగండి (పోలీసు వారు నెల నెలా రూ.100 కోట్లు సేకరించి తమకు ఇవ్వాలని ఇప్పుడు అరెస్టయి జైలులో ఉన్న రాష్ట్ర హోం మంత్రి తమను ఆదేశించారని ముంబై మహానగర మాజీ పోలీస్ కమిషనర్ ఆరోపించాడు). కర్ణాటక, గోవాలు బీజేపీ పాలిత రాష్ట్రాలు. మహారాష్ట్ర ప్రతిపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రం. వ్యవస్థీకృత అవినీతి పార్టీలకు అతీతంగా రాజ్యమేలుతుందని, రాజకీయ విశ్వాసాలు ఏమైనప్పటికీ అధికారంలో ఉన్న ప్రతి నాయకుడూ నీతి బాహ్యంగానే వ్యవహరిస్తున్నాడనేందుకు అనేక నిదర్శనాలు కనిపిస్తున్నాయి. మరి అవినీతికి వ్యతిరేకంగా కఠిన చర్యలు చేపడతామన్న వాగ్దానానికి ప్రధానమంత్రి నిబద్ధత ఏమయినట్టు? 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో నరేంద్ర మోదీ శక్తిమంతుడైన నాయకుడు అనే భావన ప్రజల మనస్సుల్లో సుస్థిరమయ్యేందుకు, అవినీతి నిర్మూలనకు కంకణం కట్టుకున్న ధర్మయోధుడు అని ఆయన గురించిన ప్రచారం ఎంతగా తోడ్పడిందో ఒక్కసారి గుర్తు చేసుకోండి. 'బహుత్ హువా భ్రష్టాచార్, అబ్కీ బార్ మోదీ సర్కార్' (అవినీతిని ఇంకా సహించడమా, ఈసారి వచ్చేది మోదీ ప్రభుత్వమే) అని ఆ సార్వత్రిక సమరంలో బీజేపీ నినదించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని దుర్బల యూపీఏ రెండో ప్రభుత్వంపై ఎక్కుపెట్టిన అస్త్రమది. అసలే కుంభకోణాల తాకిడితో కుదేలయిన కాంగ్రెస్ సంకీర్ణం మోదీ దెబ్బతో కూలిపోయింది. ఎన్నికల కురుక్షేత్రంలో అవినీతి వ్యతిరేక అస్త్రాలు సంధించడం ఏమంత కష్టం? ప్రజల జీవితాల్లో ఎల్లెడలా కన్పిస్తున్న అవినీతిని ప్రక్షాళించడం అంత సులభమా? అవినీతి ఏ దేశంలో ఏ స్థాయిలో ఉందో తెలిపే ట్రాన్సపరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ రూపొందించే వార్షిక అవినీతి సూచీ నిష్పాక్షికంగా అంచనా వేస్తుంది. 2021 జనవరిలో విడుదలైన ఆ తాజా సూచీలో మన దేశం 86వ స్థానంలో ఉంది. 2013లో ఇదే సూచీలో మన దేశం 94వ స్థానంలో ఉంది. స్వల్ప మెరుగుదల. ఇక గ్లోబల్ బ్రైబరీ ఇండెక్స్‌లో మన దేశం స్థానం 2014లో 185 నుంచి 2020లో 77కి ముందంజ వేసింది. పాలనా ప్రక్రియల డిజిటలైజేషన్ కారణంగా పన్నుల వసూళ్లు, ప్రభుత్వ సేవల్లో విచక్షణాధికారాలను దుర్వినియోగపరచేందుకు గల అవకాశాల పరిధి తగ్గిపోయింది. యూపీఏ ప్రభుత్వాల హయాంలో వలే తమ పాలనకు అవినీతి కుంభకోణాల తాకిడి లేదని మోదీ సర్కార్ పదే పదే సగర్వంగా చెప్పుకొంటోంది. అయితే అవినీతికి వ్యతిరేకంగా నిరంతర జాగరూకత వహించే సంస్థలు లేదా ఆర్థిక, రాజకీయ వ్యవస్థలతో సహా ప్రజా జీవితంలోని అక్రమాల గుట్టు మట్టులను నిశితంగా శోధించే స్వతంత్ర మీడియా కారణంగా భారీ అవినీతి కుంభకోణాలు బహిర్గత మవుతున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో రాజ్యాంగ సంస్థలు, వ్యవస్థలు బలహీనపడ్డ సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు మంచికో చెడుకో అధికారంలో ఉన్నవారికి మీడియా విశేష స్థాయిలో సహకరిస్తోంది. ఫలితంగా కేంద్రంలోని సర్వ శక్తిమంతమైన ప్రభుత్వం విధాన నిర్ణయాల ప్రక్రియలో గోప్యత పాటించగలుగుతోంది. సమాచార హక్కు చట్టం కింద చేస్తోన్న అభ్యర్థనలకు అసలు సమాధానాలు రావడమే లేదు. వచ్చినా అవి సంతృప్తికరంగా ఉండడం లేదు. కాగ్ నివేదికలపై గతంలో వలే ఇప్పుడు బహిరంగ చర్చలు జరగడమే లేదు. ప్రభుత్వాల తీరుతెన్నులను నిశితంగా పరీక్షించడంపై ప్రజల శ్రద్ధాసక్తులు సన్నగిల్లాయి. ఇక పార్లమెంటు లోపల, బయటా ఎంతో కాకిగోల అనంతరం ఏర్పాటైన అవినీతి వ్యతిరేక రాజ్యాంగ సంస్థ లోక్‌పాల్ ప్రస్థానం ఆదిలో హంసపాదు చందమయింది. సామాజిక మాధ్యమాలలో ఏదైనా ఒక అవినీతి కేసు గురించి ప్రస్తావన వచ్చినా అది ఎడతెగని చర్చకు నోచుకోవడమే లేదు. వివాదాస్పద ఎన్నికల బాండ్లే అందుకొక నిదర్శనం. ఎన్నికల నిధుల విధానం వ్యవస్థాబద్ధం కాకపోవడం వల్లే ఇటువంటి అవకతవకలు చోటు చేసుకొంటున్నాయి. సార్వత్రిక ఎన్నికలు జరిగిన 2019%--%20 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపేణా మొత్తం రూ. 3,249 కోట్ల విరాళాలు అందాయి. ఇందులో రూ.2,606 కోట్లు ఒక్క బీజేపీకే సమకూరాయి. అంటే మొత్తం ఎన్నికల బాండ్ల సొమ్ములో 75 శాతానికి పైగా బీజేపీకే అందింది. దీన్ని బట్టి రాజకీయ పార్టీలకు ఆర్థిక వనరుల అందుబాటులో ఎంత అంతరం ఉందో స్పష్టమవుతోంది. ఈ రాజకీయ విరాళాలపై సమాచారం పారదర్శకంగా అందుబాటులో లేకపోవడం మరింత ఆందోళనకరమైన విషయం. ఆశ్రిత పక్షపాతం పెరిగిపోయేందుకు సైతం ఎన్నికల బాండ్లు అమితంగా తోడ్పడుతున్నాయనడంలో సందేహం లేదు. ఎన్నికల బాండ్ల వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహించేలా చేయవలసిన బాధ్యత ఉన్న రాజ్యాంగ సంస్థలు కూడా అందుకు శ్రద్ధ చూపడం లేదు. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం శీఘ్రగతిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల ఎన్నికల బాండ్లు అధికార పక్షానికే ఎక్కువ ప్రయోజనకరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. రాజ్యాంగ సంస్థలు తమ రాజ్యాంగ బాధ్యతలను నిష్కర్షగా నిర్వర్తించనంతవరకు ఎన్నికల సంస్కరణలు అసంపూర్ణంగా ఉండిపోతాయనడంలో సందేహం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు గుండె కాయ వంటివి. ఎన్నికల యంత్రం పని చేసేది డబ్బు అనే తైలంతోనే సుమా! నిత్యం ఎక్కడో ఒక చోట ఏదో ఒక ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంటు వరకు తమ ప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటూనే ఉంటారు. నిరంతర ధన ప్రవాహాన్ని ఈ ఎన్నికలు డిమాండ్ చేస్తాయని మరి చెప్పనవసరం లేదు. ప్రధాన రాజకీయ పక్షాలు తమకు అవసరమైన ఎన్నికల నిధులకు కార్పొరేట్ సంస్థలపై ఆధారపడుతుంటాయి. రాష్ట్ర, జిల్లా స్థాయి, ఇంకా కింది స్థాయిలో అభ్యర్థులు, పార్టీలు తమకు అవసరమైన నిధుల కోసం స్థానిక 'సిండికేట్ల'పై ఆధారపడడం కద్దు. నిజానికి అవినీతి 'వికేంద్రీ కరణ' అయింది.. అది, కేంద్రీకృతమయిన అధికారంతో సహ జీవనం చేస్తోంది. ప్రభుత్వాధికారుల బదిలీకి, లాభదాయక పోస్టింగ్స్ ఇచ్చేందుకు భిన్న భారీ మొత్తాల్లో ఉన్నత స్థాయిలోని వారికి జరిపే చెల్లింపులుబీ డ్యాన్స్ బార్లకు రక్షణ కల్పించేదుకు వాటి యాజమాన్యాల నుంచి అవినీతిపరులైన రాజకీయవేత్తలు గ్యాంగ్ స్టర్స్ వసూలు చేసుకునే మొత్తాలు, అక్రమగనుల తవ్వకాలకు అనుమతులు, భూ వినియోగంలో మార్పులు, భవన నిర్మాణ నిబంధనలు, విద్యాసంస్థల్లో మేనేజ్‌మెంట్ సీట్ల పెంపుదల, గ్రామీణ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్టులు... ఇలా ప్రతి చోట అవినీతికి ఆస్కారముంది. నాయకులు, అధికారులు ఈ అవకాశాలను ఎంతగా ఉపయోగించుకోవాలో అంతగా ఉపయోగించుకుంటున్నారు. కాకపోతే ప్రజాప్రతినిధుల ఆస్తులు స్వల్పకాలంలోనే ఎలా పెరుగుతాయి? ఎవరి స్థాయిలో వారు అవినీతికి పాల్పడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. ఈ వాస్తవాల దృష్ట్యా అవినీతి నిర్మూలన విషయమై నరేంద్రమోదీ వాగ్దానం ఎన్నికల ప్రయోజనాల కోసం చక్కగా అల్లిన కథనంలా కనిపిస్తోంది. నిశిత పరిశీలనకు అది తేలిపోతుంది. కఠినపరీక్షకు అది నిలబడలేదు. బీజేపీ పాలిత కర్ణాటక, గోవాలలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు ఎందుకు చేపట్టడం లేదు? అవినీతి నిర్మూలనలో గత ప్రభుత్వాల కళంకిత తీరుతెన్నులను అదేపనిగా తప్పుపట్టడం వల్ల ఇంకెంత మాత్రం ప్రయోజనం ఉండదు. అటువంటి ధోరణులను ప్రజలు హర్షించే రోజులు గతించాయి. ఇక్కడ ఒక ఆసక్తికరమైన వాస్తవాన్ని ప్రస్తావించి తీరాలి. కర్ణాటకలో జనతా దళ్ (ఎస్)– కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 10 శాతం కమిషన్ డిమాండ్ చేసేవారని, ఇప్పుడు 30 శాతం డిమాండ్ చేస్తున్నారని ప్రధానమంత్రి కార్యాలయానికి రాసిన లేఖలో కర్ణాటక కాంట్రాక్టర్ల సంఘం పేర్కొంది. ద్రవ్యోల్బణం అవినీతినీ ప్రభావితం చేస్తోంది మరి! తాజా కలం: ఇటీవల నేను మేఘాలయ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌ను ఇంటర్వ్యూ చేశాను. గోవా గవర్నర్‌గా ఉన్నప్పుడు పాంజిమ్‌లోని బీజేపీ ప్రభుత్వం చివరకు కొవిడ్ బాధితుల సహాయ కార్యకలాపాల్లో కూడా అవినీతికి పాల్పడడం తనను దిగ్భ్రాంతి పరిచిందని మాలిక్ తెలిపారు. ఆ విషయమై ఫిర్యాదు చేస్తూ ప్రధానమంత్రికి ఒక లేఖ రాశానని ఆయన చెప్పారు. 'ఏం జరిగిందని' ప్రశ్నించగా 'చూస్తున్నారుగా, గోవా రాజ్‌భవన్ నుంచి నన్ను షిల్లాంగ్ రాజ్‌భవన్‌కు పంపించారని' సత్యపాల్ మాలిక్ నిట్టూరుస్తూ చెప్పారు.

# జస్టిస్ చంద్రు మాటలు సుప్రీం చెప్పినవే.. ఎందుకీ ట్రోల్స్?



%భిన్నాభిప్రాయాలనూ సహేతుక విమర్శలను భరించలేని అసహన వాతావరణం పెరిగిపోతున్న నేపథ్యంలో దేశంలోనూ ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లోనూ ఏ కాస్త తేడా వచ్చినా వికృత ప్రచారాలకు దిగడం, సోషల్ మీడియాలో ట్రోల్స్ సర్వసాధారణంగా మారాయి. అమానుష పీడనకు గురైన ఆదివాసుల కోసం నిస్వార్థంగా న్యాయ పోరాటం చేసి జై భీమ్ చిత్రానికి ప్రేరణగా నిల్చిన జస్టిస్ చంద్రు ఇలాంటివారికిప్పుడు టార్గెట్ అవడం విచారకరం. షరా మామూలుగా ప్రతిదాన్ని వైసిపి, టిడిపి కోణాల నుంచి మాత్రమే చూసే ఎ.పి మీడియా, పాలక పార్టీలూ ఇందుకు ఆధ్వర్యం వహిస్తున్నాయి. తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తిగా ఏకంగా 96 వేల కేసులు పరిష్కరించి, పదవీ విరమణ వరకూ నిస్వార్థంగా నిరాడంబరంగా వ్యవహరించిన జస్టిస్ చంద్రు ఇప్పుడు దేశంలో న్యాయానికి సామాజిక న్యాయానికి ప్రతీక కావడం గిట్టని చాలా శక్తులు ఇందులో గొంతు కలుపుతున్నాయి. కెవిపిఎస్, ఐలూతో సహా పలు సంస్థలు మానవ హక్కుల దినోత్సవాన విజయవాడ రప్పించి ఎం.బి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగంలో ఎ.పి హైకోర్టు గురించి, రాజకీయాల గురించి చేసిన కొన్ని వ్యాఖ్యలు మింగుడుపడని వీరంతా ఆయన వ్యక్తిత్వానికి మసిపూసే ప్రయత్నం చేస్తున్నారు.

**లీగల్ బ్యాటిల్స్‌లో ఎ.పి**

ఎ.పి విషయమే తీసుకుంటే అమరావతి రాజధాని నిర్మాణం సమయంలో భూ సమీకరణ, పర్యావరణ వంటి విషయాలపై పలువురు కేసులు వేసి ఉపశమనం పొందినపుడు ఉత్తర్వులు తెచ్చినపుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించేవారు. జగన్ వచ్చాక ఈ ప్రభుత్వ నిర్ణయాలు, చర్యలు, అరెస్టులు, కేసులు వంటి చాలా వాటిని హైకోర్టులో సవాలు చేస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు వచ్చాయి. రోజుకు రెండు మూడు అలాంటివి సంభవించిన సందర్భాలు కూడా వున్నాయి. ప్రభుత్వం, పాలకపక్షం హైకోర్టుపై బహిరంగంగా ప్రతికూల వ్యాఖ్యలు చేశాయి. ముఖ్యమంత్రి జగన్ స్వయంగా న్యాయమూర్తులపై లేఖలు రాశారు. ప్రధాన న్యాయమూర్తితో సహా రెండు సార్లు బదిలీ అయ్యారు. ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి, దాన్ని బలపర్చే మీడియా హైకోర్టు తీర్పులను రాజ్యాంగ ప్రక్రియగా గాక రాజకీయ కోణంలో ప్రచారం చేయడంతో తమ విజయాలుగా చూపుకోవడంతో ఈ ఘర్షణాత్మక వాతావరణం మరింత ముదిరింది. వైసిపి అనుయాయులు హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను సిబిఐ విచారించే వరకూ వెళ్లింది.

**సుప్రీం అభ్యంతరం, స్టే**

మరోవైపున హైకోర్టు న్యాయమూర్తులు కొందరు చేసిన వ్యాఖ్యలు ఇచ్చిన ఉత్తర్వులు పరిధి మించిపోయాయనే అభిప్రాయం ఏర్పడింది. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ నడుస్తున్నదో కుప్పకూలిందో తేలుస్తామని తగు సిఫార్సు చేస్తామని 2020 అక్టోబర్ 1న జస్టిస్ రాకేశ్‌కుమార్ అన్నమాటలు, అందుకోసం చర్యలు ప్రారంభించడం తీవ్ర పరిస్థితికి దారితీశాయి. వాటిని ఉపసంహరించుకోమని అడ్వకేట్ జనరల్ శ్రీరాం కోరినా నిరాకరించిన మీదట రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది. రాష్ట్రపతి పాలన విధించడం అవసరమా అనే విషయం పరిశీలిస్తామని హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై 2020 డిసెంబర్ 18న అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎ బాబ్డే నాయకత్వంలోని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. సి.జె బాబ్డే ఇలా అన్నారు: "లోగడ ఎవరైనా ఇలాంటి ఆదేశాన్ని చూశారా? అత్యున్నత న్యాయస్థానంగా మేము దీన్ని ఆందోళనకరంగా పరిగణిస్తున్నాము. ఈ ఆదేశాన్ని నిలుపుచేస్తున్నాము..." కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా ఇదే విధమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. అసలు హైకోర్టుకు రాష్ట్రంలో రాజ్యాంగ వైఫల్యం జరిగిందా అని పరిశీలించే అవసరం ఏమొచ్చింది?' అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది మెహఫూజ్ అహం నజ్కీ కూడా అది హైకోర్టు పనికాదని స్పష్టం చేశారు. రాష్ట్రపతి పాలన అవసరమా అని నిర్ణయించాల్సింది కార్యనిర్వాహకవర్గం మాత్రమేనని, గవర్నర్ నివేదిక తర్వాత రాష్ట్రపతి నిర్ణయం తీసుకుంటారని కూడా ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. ఇలాంటి ఉదాహరణలు అటూ ఇటూ కూడా అనేకం వున్నా స్థలాభావం రీత్యా ఇక్కడికి పరిమితం చేస్తాను. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, హైకోర్టు ఆదేశాల పట్ల అలక్ష్యం గురించి మందలించిన సందర్భాలు కూడా చాలానే వున్నాయి.

**రాజధాని కేసులపై అన్నదేమిటి?**

విజయవాడ సభలో జస్టిస్ చంద్రు చేసిన వ్యాఖ్యలు అక్షరాలా ఇవే. ప్రభుత్వం రాజకీయ పార్టీలతో కాకుండా కోర్టుతో పోరాడుతున్నదని చెప్పడంలో రెండు కోణాలు వున్నాయి. దీనితో ఆయన రాజధాని వికేంద్రీకరణ కేసును కూడా ప్రస్తావించారు. ఇప్పటికి ఏడాదిగా వాయిదా పడుతూ ఈ మధ్యనే పునఃప్రారంభమైన ఈ కేసు ధర్మాసనంలో ఇద్దరు న్యాయమూర్తులు రాజధానిలో స్థలాలు పొందిన వారు గనక ఇతరులు విచారించడం మంచిదని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయితే ప్రధాన న్యాయమూర్తి ప్రశాంతకుమార్ మిశ్రా ఆ వాదనతో ఏకీభవించలేదు. ఆ నిరాకరణను లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరగా చివరలో చూస్తానని అన్నారు. ఈ దశలో ప్రభుత్వ న్యాయవాది సదరు బిల్లును ఉపసంహరించుకుంటున్నట్టు చెప్పడం, తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిపోయాయి. తాము పాత విధానానికే కట్టుబడి వున్నామనీ, మరింత పకడ్బందీగా తెస్తామని ప్రభుత్వం చెప్పింది. ఈ విధంగా కేసు విచారించి తుది తీర్పునిచ్చే అవకాశం లేకుండా పోయిందని జస్టిస్ చంద్రు అన్నారు. ఈ విషయంలో ఆయన వ్యాఖ్యలు ప్రభుత్వానికి, న్యాయ వ్యవస్థకూ వర్తించే విధంగా వున్నాయి తప్ప ఏకపక్షంగా లేవు. విచారణ త్వరగా జరిగి ప్రతిష్టంభన తొలగిపోవాలన్న భావనే ఇక్కడ కనిపిస్తుంది. వీటిని జగన్ ప్రభుత్వం చెప్పించిందని, ఇదో పెద్ద పథకం ప్రకారం జరిగిందని అభాండాలు వేయడం తగనిపని. అంతటితో ఆగక ఆయన న్యాయ పోరాట చరిత్రపైనే బురదజల్లడం, జై భీమ్ కథను అందులో అత్యంత విషాదకరమైన చినతల్లి పాత్రను కూడా కించపర్చడం వ్యతిరేకుల ఉక్రోషాన్ని, ద్వేషాన్ని వెల్లడిస్తుంది. నిజానికి జై భీమ్ అంతటి విజయం సాధించడం, అందులోనూ జస్టిస్ చంద్రు ప్రకటిత మార్క్సిస్టుగా అంబేద్కర్ భావాలను బలంగా ప్రచారం చేయడం జీర్ణం చేసుకోలేని శక్తులు చాలా వున్నాయని దీంతో మరోసారి రుజువవుతున్నది. జై భీమ్ విడుదల తర్వాత చంద్రుకు బ్రహ్మరథం పట్టిన కొందరు ఈ వ్యాఖ్యలు నచ్చనంత మాత్రాన గౌరవం పోయిందనడం, ఆయన అమ్ముడుపోయారని నిందలు వేయడం ఎంత హీనం?

ఎ.పి హైకోర్టు స్పందన కూడా కొంచెం శ్రుతిమించింది. తమపై వ్యాఖ్యలు చేశారు గనక ఆగ్రహం రావడం అర్థం చేసుకోవచ్చు గాని సినిమాలతో సెలబ్రిటీలుగా మారి ప్రచారం కోసం ఇదంతా చేస్తున్నారనీ, సెలబ్రిటీ లైట్లు ఆర్పేస్తామని వ్యాఖ్యానించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. న్యాయస్థానాలు దీపాలు వెలిగించాలి గాని ఆర్పకూడదు. తాము మానవ హక్కుల కోసం చాలా చేశామని కొన్ని కేసులను ఉదహరించారు. మంచి చేసినప్పుడు మెచ్చుకున్నట్టే పొరబాటు ధోరణులను విమర్శించడం సహజం. మానవ హక్కుల సభలో ఇవన్నీ మాట్లాడటం తప్పని తప్పు పట్టడం అంటే తమ సీనియర్ న్యాయమూర్తి వాక్స్వాతంత్ర్యాన్నే ఒప్పుకోవడం లేదన్నమాట.

**జాతీయంగానూ చర్చ**

వాస్తవానికి జాతీయంగానే ఈ సమయంలో న్యాయ వ్యవస్థపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఇంటా బయటా విమర్శలు వస్తున్నాయి. న్యాయమూర్తులు కొంత భిన్నమైన స్థాయిలో వుంటారని సిజెఐ ఎన్.వి.రమణ ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యపై న్యాయ పత్రికల్లో విమర్శలు వచ్చాయి. మాజీ సిజెఐ, ప్రస్తుత రాజ్యసభ ఎం.పి రంజన్ గొగోరు 'న్యాయమూర్తికి న్యాయం' అంటూ రాసిన ఆత్మకథ అనేక విధాలైన వ్యాఖ్యలకు దారితీసింది. ఆయన అందులో అయోధ్య తీర్పుతో సహా చాలా వాటిని ప్రస్తావించారు. తన పదవీ కాలం చివరి రోజున ఎలాగైనా దాన్ని పూర్తి చేయాలని ఎంత తాపత్రయపడిందీ చెప్పేశారు. రాఫెల్ తీర్పునూ సమర్థించుకున్నారు. హైకోర్టులకూ సుప్రీం కోర్టుకూ జడ్జిలను సిఫార్సు చేయడంలో కేంద్రం నుంచి ఎదురైన ఒత్తిళ్లను దాదాపుగా అంగీకరించారు. తన కన్నా ముందు సి.జెగా వున్న దీపక్ మిశ్రా తీరుపై తనతో సహా నలుగురు జడ్జిలు మీడియా ముందు చేసిన విమర్శలను సమర్థించుకున్నారు. తనపై ఒక మహిళ చేసిన అరోపణలను విచారించే ధర్మాసనంలో తాను కూడా వుండటం సరికాదని విమర్శలు వచ్చాయని గుర్తుచేస్తూ...తను వుండాల్సింది కాదని ఇప్పుడు ఒప్పుకున్నారు. మనుషులెవరైనా తప్పులు చేస్తారని జోడించారు. ఇక తాను రాజ్యసభకు నామినేషన్ ఒప్పుకోవడంలో తప్పేమీ లేదని సమర్థించుకున్నారు. అంతటితో ఆగక దానివల్ల తనకు ఆర్థికంగా లాభంలేదనీ, ప్రధానమైన చర్చ వుందనుకున్నప్పుడే సభకు వెళ్తా తప్ప రోజు వెళ్లనని కూడా పేర్కొన్నారు (దీనిపై ప్రతిపక్షాలు హక్కుల నోటీసు కూడా ఇచ్చే యోచనలో వున్నాయి). ఇదే విదంగా న్యాయమూర్తుల పెన్షన్ పెంపుపై బిల్లును ఆమోదించే సందర్భంలో పార్లమెంటు సభ్యులు తీవ్రమైన విమర్శలే చేశారు. కొందరు న్యాయమూర్తులు, హైకోర్టుల సి.జెలు కూడా లౌకిక తత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని సిపిఎం సభ్యుడు జాన్ బ్రిటాస్ రాజ్యసభలో ఆక్షేపించారు. కేంద్రం ఇష్టానుసారం న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు చేస్తున్నదని ఇందుకు వయసు, ప్రతిభ, అనుభవం వంటి కొలబద్దలేవీ నిర్దిష్టంగా పాటించడం లేదని తప్పు పట్టారు. తమకు నచ్చని పేర్లు కొలీజియం సిఫార్సు చేస్తే ఎంతకాలమైనా తేల్చకుండా ఆలస్యం చేస్తారని కూడా గుర్తు చేశారు. ఈ సందర్భంగా సమాధానమిచ్చిన న్యాయ శాఖమంత్రి రిజ్జు తమకు నచ్చని వారి నియామకాన్ని నిలిపేసే హక్కు ప్రభుత్వానికి వుందని చెప్పేశారు. న్యాయమూర్తులను సంప్రదించి నియమించాలనేది కాస్త కొలీజియం ఒప్పుకుంటేనే నియమించాలన్నట్టు మారిపోయిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. కొలీజియం విధానంలో లోపాలు చెబుతూనే ప్రభుత్వం ఇంతకాలం తర్వాత జ్యుడిషయల్ కమిషన్ గురించి హడావుడి పడటాన్ని జాన్ బ్రిటాస్ విమర్శించారు. ఇవన్నీ తాజా పరిణామాలేనని గుర్తుచేసుకుంటే న్యాయ వ్యవస్థ ప్రక్షాళన కూడా చాలా అవసరమని స్పష్టమవుతుంది. అయితే వేరుగా చర్చించాల్సిన చాలా లోతైన సమస్య. న్యాయ వ్యవస్థపై చర్చలో ముందువెనక ఇన్ని కోణాలు వుండగా లా మథనంలో ఆరితేరిన జస్టిస్ చంద్రు వంటి వారి వ్యాఖ్యలను అర్థం చేసుకోవవలసింది పోయి ఆక్రోశించడం అర్థరహితం.

# బ్యాంకింగ్ బిల్లులపై పోరాటం

ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటుపరం చేసే బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మొత్తం 26 బిల్లుల్లో బ్యాంకింగ్ చట్ట సవరణ బిల్లు కూడా ఉంది. మరో కీలకమైన పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ చట్ట సవరణ బిల్లును కూడా ప్రవేశపెట్టబోతున్నారు. బ్యాంకులకు సంబంధించిన ఏ చిన్న విషయమైనా సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉంటుంది. బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె జరుగుతోంది. బ్యాంకుల ప్రైవేటీకరణపై మరో పోరాటానికి సిద్ధంగా ఉండమని ఢిల్లీ రైతు ఉద్యమ నేత రాకేష్ సింగ్ తికాయత్ ప్రజలకు సందేశం కూడా ఇచ్చారు. ప్రభుత్వం బ్యాంకులను బలోపేతం చేసి ఆర్థికవ్యవస్థను వేగవంతం చేసే బాధ్యతలు అప్పగించాల్సిన సమయంలో ప్రభుత్వం పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తోంది. ఇందిరాగాంధీ ప్రభుత్వం బ్యాంకులను జాతీయం చేస్తూ, దేశంలోని అన్ని ప్రాంతాలను ముందుకు తీసుకెళ్లడంలో ఈ ప్రైవేటు బ్యాంకులు తమ సామాజిక బాధ్యతను నిర్వహించడం లేదని, కేవలం తమ యాజమాన్యాల చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయని ఆరోపించారు. 1980లో మొరార్జీ దేశాయ్ జనతా పార్టీ సర్కార్ మరో ఆరు బ్యాంకులను జాతీయం చేసింది. కానీ బ్యాంకుల జాతీయాకరణ జరిగిన 52 సంవత్సరాల తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఆ చక్రాన్ని వెనక్కు తిప్పుతోంది. ప్రైవేట్ బ్యాంకులు దేశ ప్రయోజనాలకోసం కాకుండా తమ యాజమాన్యం ప్రయోజనాలే చూస్తాయని బ్యాంకుల జాతీయాకరణ సమయంలో స్పష్టమైంది. అందుకే ఈ నిర్ణయం కేవలం సిబ్బందికే కాకుండా, మొత్తం దేశానికే ప్రమాదకరం. గత కొన్నేళ్లుగా ఐసిఐసిఐ బ్యాంక్, యస్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, లక్ష్మీవిలాస్ బ్యాంకుల్లో బయటపడిన అవకతవకలతో ప్రైవేటు బ్యాంకులు మెరుగ్గా పనిచేస్తాయనే వాదన కూడా బలహీనపడింది. ఏదైనా ఒక బ్యాంక్ పూర్తిగా మునిగిపోయే స్థితికి చేరుకున్నప్పుడు ప్రభుత్వమే ముందుకు వచ్చి దానిని ఆదుకోవాలి. అప్పుడు ఆ బాధ్యతను ఏదో ఒక ప్రభుత్వ బ్యాంక్ నెత్తిన రుద్దుతారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్‌లో ఇప్పటివరకూ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఏదీ మునిగిపోకుండా ఉండడానికి అదే కారణం. బ్యాంకుల విలీనంతో ఆర్థిక ప్రగతి ఊపందుకోదని కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలి. బ్యాంకుల్లో సామాన్య ప్రజలు జమ చేసుకున్న డబ్బు రూ.127 లక్షల కోట్లు ఉంది. ముందు అది భద్రంగా ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు పెద్ద బ్యాంకులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచించినా అమెరికాలో పెద్ద బ్యాంకులు కూడా విఫలమయ్యాయి, భారత్‌లో అలా జరగకూడదనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. బ్యాంకులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) రూ.15 లక్షల కోట్ల వరకూ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ విషయంపై దృష్టి తక్కువగా పెడుతోంది. ఎన్‌పిఎ లంటే వసూలు కాకుండా మిగిలిపోయిన మొండి రుణాలు. మరి బ్యాంకుల విలీనం జరిగిన తర్వాత ఈ డబ్బును వెనక్కిరప్పిస్తారా అనే ప్రశ్నకు ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలి.



## మధిర నియోజకవర్గ కార్యాలయంలో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం

మధిర, డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: మధిర నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం మధిర నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిథి ఖమ్మం పార్లిమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వరులు గారు మాట్లాడారు అభిప్రాయ సేకరణలో మధిర నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్ష కార్యదర్శిలు ,నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర జిల్లా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథంను మధిర నియోజకవర్గ ఇంఛార్జిగా కొనసాగించటానికి ఎంపిక చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు సదరు విషయాన్ని జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపుటకు ఆమోదించటమైనది

## అమ్మాయిల పెళ్లి వయసు...
# 18 నుండి 21కి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అన్ని రంగాల్లోనూ లింగ సమానత్వం, మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్నప్పుడు.. వివాహ వయసు విషయంలోనూ ఆ సమానత్వం తీసుకురావాలని జయా జైట్లీ పేర్కొన్నారు. దీనిపై యూనివర్సిటీలు, కాలేజీలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ యువత అభిప్రాయాలు సేకరించామని, 22 లేదా 23 సంవత్సరాలు ఉండాలని ఎక్కువమంది అభిప్రాయపడ్డారని తెలిపారు. అన్ని మతాల వారి నుంచీ ఇదే అభిప్రాయం వచ్చిందని చెప్పారు. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీ గతేడాది డిసెంబరులోనే సిఫారసులను ప్రధానమంత్రి కార్యాలయంతోపాటు మహిళా-శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ, నీతి ఆయోగ్‌లకు సమర్పించిందన్నారు. కమిటీలో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ తోపాటు విద్య, మహిళా-శిశు అభివృద్ధి, న్యాయ శాఖల కార్యదర్శులు కూడా సభ్యులుగా ఉన్నారు.

1978 సంవత్సరం నుంచి అమ్మాయిల కనీస వివాహ వయసు 18గా కొనసాగుతోంది. అయితే, చట్టం చేయడంతోనే విజయం సాధించలేమని ఆక్స్‌ఫాం ఇండియా జెండర్ జస్టిస్ నిపుణురాలు అమితా పాత్ర పేర్కొన్నారు. 27% పెళ్లిళ్లు 18 ఏళ్ల వయసులోపే జరుగుతున్నట్టు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడైందని చెప్పారు. ప్రస్తుతం 50-60% పెళ్లిళ్లు 21 ఏళ్ల వయసుకు ముందే జరుగుతున్నాయని తెలిపారు. ఎగువ, మధ్య తరగతి కుటుంబాల్లో బాలికలకు 21 ఏళ్ల వయసు కంటే చాలా ముందే వివాహాలు జరుగుతున్నాయన్నారు.

తాజా చట్ట సవరణతో అవి నేరం అవుతాయని చెప్పారు. దీన్ని అంతర్లీన కారణాలను పరిశీలించకుండా, కేవలం పైపై లక్షణాలకు చికిత్స చేసే చర్యగా పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అభివర్ణించింది. సమాజంలో లోతుగా పాతుకుపోయిన లింగ అసమానతలు, తిరోగమన సామాజిక నిబంధనలు, ఆర్థిక అభద్రత, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల లేమి వల్ల శతాబ్దాలుగా బాల్య వివాహాలు కొనసాగుతున్నాయని పేర్కొంది. కాగా, భౌగోళికంగా వివిధ ప్రాంతాల్లో అనుసరిస్తున్న విధానాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఢిల్లీలోని పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్ అండ్ డెవల్‌పమెంట్ సెంటర్ డైరెక్టర్ షీలా సి.వీర్ అభిప్రాయపడ్డారు.

'ఆడపిల్లల ఉన్నత విద్య'కు మేలు: వాసిరెడ్డి పద్మ

అమ్మాయిల వివాహ వయసును 21 ఏళ్లకు పెంచడం వల్ల ఆడపిల్లల ఉన్నత విద్యకు ఎంతో ఉపయోగపడుతుందని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, వివాహ చట్టంతోపాటు పలు వ్యక్తిగత చట్టాలకు సవరణలు తేవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నప్పటికీ హర్షించదగినదేనని చెప్పారు.

# రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

**500 కోట్లతో ఫ్యాక్టరీని విస్తరించనున్న మార్స్ పెట్‌కేర్ ఇండియా**

**200 మందికి ఉపాధి.. ప్రభుత్వంతో ఎంవోయూ**

**అనుమతుల జారీలో అత్యంత సానుకూల వైఖరి మాది: మంత్రి కేటీఆర్**



హైదరాబాద్, డిసెంబర్ 16 :పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న తెలంగాణకు మరో భారీ పెట్టుబడి వచ్చింది. బలమైన మార్కెట్, వ్యాపారాభివృద్ధికున్న విస్తృత అవకాశాలతో మార్స్ పెట్‌కేర్ ఇండియా రూ.500 కోట్లతో ప్లాంట్ విస్తరణకు ముందుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు.. వేగంగా ఇస్తున్న అనుమతులు.. పారిశ్రామిక విస్తరణకు దోహదం చేస్తున్నాయి. సమర్థవంతమైన అధికార యంత్రాంగం కృషీ కలిసొస్తున్నది.

పెంపుడు జంతువుల ఆహార కంపెనీ మార్స్ పెట్‌కేర్ ఇండియా సంస్థ రూ.500 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లోని తన ఫ్యాక్టరీని విస్తరించబోతోంది. ఈ మేరకు గురువారం సంస్థ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో ప్రభుత్వంతో ఎంవోయూ (మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్)ను కుదుర్చుకున్నారు. ఈ విస్తరణ ద్వారా స్థానికంగా 180 నుంచి 200 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. అదేవిధంగా పెట్ ఆహార పదార్థాల తయారీకి వినియోగించే ముడి సరుకులకు సంబంధించి కూడా స్థానికంగా వ్యాపారాలు మరింత పెరిగేందుకు దోహదపడనుంది.

మెగా ప్రాజెక్టు కేటగిరీలో ఈ పరిశ్రమకు ప్రోత్సాహకాలు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్.. కంపెనీ యాజమాన్యానికి హామీ ఇచ్చారు. మార్స్ పెట్‌కేర్ సంస్థ ఉత్పత్తుల తయారీలో అవసరమైన ముడి పదార్థాలకు సంబంధించి కూడా రాష్ట్రం నుంచి మరిన్ని ఒప్పందాలు చేసుకోనున్నట్టు తెలియజేశారు. అలాగే వ్యాపారపరంగా కూడా తెలంగాణ రాష్ట్రం, మార్స్ పెట్‌కేర్ సంస్థ మధ్య భాగస్వామ్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. మార్స్ పెట్‌కేర్ ఇండియా ఎండీ గణేశ్ రమణి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో 2008లోనే తొలి ఉత్పాదక కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. తయారు చేసిన ఆహారం పెంపుడు జంతువులకు అందించడంపై అవగాహన పెరగడంతో మార్కెట్ సైతం పుంజుకుంటోందన్నారు. 2019లో 16 శాతం పరిశ్రమ వృద్ధి చెందగా, 2020లో 20 శాతానికి చేరిందన్నారు. ఈ రెండేండ్లలో మార్కెట్‌లో సంస్థ మొదటి స్థానంలో నిలిచిందని, 2021లోనూ మార్కెట్ షేర్ 35 నుంచి 40 శాతం వరకు పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయన్నారు. ఇప్పుడు ఫ్యాక్టరీ విస్తరణ ఇందుకు మరింత దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా విస్తరణ

పెంపుడు జంతువుల ఆహార రంగంలో పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఆసియా మొత్తం ఎగుమతులు చేసేలా ఫ్యాక్టరీని మార్స్ పెట్‌కేర్ ఇండియా విస్తరిస్తున్నది. ఇందులో భాగంగానే సెకండ్ డ్రై యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ విస్తరణ కారణంగా ప్యాకింగ్ లైన్ కెపాసిటీ పెరగనున్నది. దీనివల్ల కేవలం దేశానికే కాకుండా ఆసియా దేశాలన్నింటికీ డ్రై పెట్ ఫుడ్‌ను సంస్థ అందించనున్నది. ఇక స్థానికులకు శిక్షణ ఇచ్చిమరీ ఉద్యోగాల్లోకి సంస్థ తీసుకోనున్నది. వీలైనంత వరకు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దీంతో మహిళా సాధికారతకు సైతం ఊతమిచ్చినట్టు అవుతుందని నిర్వాహకులు తెలిపారు. కాగా, సిద్దిపేట జిల్లాలోని గ్రామాల సంక్షేమానికి తమ వంతు సహకారాన్ని కొనసాగించనున్నట్టు సంస్థ ఈ సందర్భంగా తెలియజేసింది.

హైదరాబాద్‌లో రెడ్‌బస్ 'ఆర్-జోన్' ప్రముఖ బస్సు ప్రయాణ సేవల సంస్థ రెడ్‌బస్..హైదరాబాద్‌లో 'ఆర్-జోన్'లను ఏర్పాటుచేసింది. బస్సులకోసం రోడ్ల పక్కన ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా ఈ జోన్లను నెలకొల్పింది. ఇందుకోసం టీ-హబ్‌లో శిక్షణ పొందిన ఎయిర్‌ఫైతో రెడ్‌బస్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు సంయుక్తంగా ఆర్-జోన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను మంత్రి కేటీఆర్ అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. బస్సుల కోసం రోడ్ల పక్కన ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఆర్-జోన్‌లలోనే ప్రయాణీకులు సులభంగా బస్సు ఎక్కవచ్చని తెలిపారు. ఆర్‌జోన్‌లోకి వచ్చే ప్రయాణీకులకు ఉచితంగా వై-ఫై సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 32 చోట్ల ఆర్-జోన్‌లను ఏర్పాటు చేసిన సంస్థ.. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి మరో 130 జోన్లను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించారు.

'రాష్ట్రంలోకి మరిన్ని పెట్టుబడులు వచ్చేలా.. సులభతరంగా వ్యాపారాలు ప్రారంభించేలా తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన అన్ని అనుమతులు, వసతులు కల్పించడంలో ఎంతో చొరవ తీసుకుంటున్నాం. మార్స్ పెట్‌కేర్ ఇండియా దశాబ్దకాలంగా తెలంగాణలో విజయవంతంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. ఆ సంస్థ విస్తరణకు పూర్తి సహకారం అందిస్తాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధితోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి'

కేటీఆర్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేకించి మంత్రి కేటీఆర్ గత కొన్నేండ్లుగా అందిస్తున్న సహకారానికి కంపెనీ తరఫున కృతజ్ఞతలు. ఇక్కడి ప్రభుత్వ అధికారులతో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో మరింత విస్తరిస్తుందన్న నమ్మకం నాకున్నది. ఎంతో వేగంగా కావాల్సిన అనుమతులు రావడం అభినందనీయం'

గణేశ్ రమణి, మార్స్ పెట్‌కేర్ ఇండియా ఎండీ

ఎంఎస్ఎన్ మందుకు అమెరికా ఓకే ఫార్మా కంపెనీ ఎంఎన్ఎన్ లాబొరెటరీస్ జెనెరిక్ ఔషధం కాన్‌గ్రెలర్‌కు అమెరికా డ్రగ్ రెగ్యులేటర్ యూఎస్ఎఫ్‌డీఐ ఆమోదం లభించింది. యాంజియోప్లాస్టీ చేయించుకునే పేషెంట్లకు రక్తం గడ్డకట్టడం, గుండెపోటు వంటి రిస్కులను తగ్గించడానికి ఈ ఔషధాన్ని ఉపయోగిస్తారు. ఇప్పటికే కాన్‌గ్రెలర్‌కు భారత రెగ్యులేటర్ డీసీజీఐ అనుమతిని ఎంఎస్ఎన్ లాబ్ పొందింది. కీలకమైన అమెరికా మార్కెట్లో తాము వృద్ధి సాధించడానికి తాజా యూఎస్ఎఫ్‌డీఏ అనుమతి ఉపకరిస్తుందని కంపెనీ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.

## రాష్ట్ర నిధులతోనే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

కింద 18,25,700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని, మరో 18,86,970 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా 240 టీఎంసీలు ఎత్తిపోస్తారని, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, నల్లగొం డ, సంగారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, నిర్మల్, మేడ్చల్ మల్కాజిగిరి, పెద్దపల్లి జిల్లాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. 2021 అక్టోబర్ 10 నాటికి 83.7 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. రూపాయికి రూపాయిన్నర లబ్ధి కలుగుతుందన్న అంచనాతో 2018 జూన్‌లో సాగునీరు, వరద నియంత్రణ, బహుళార్థ సాధక ప్రాజెక్టుల సలహా కమిటీ.. ప్రాజెక్టు నిర్మాణానికి 80,190.46 కోట్ల అంచనా వ్యయాన్ని ఖరారు చేసిందన్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 80,321.57 కోట్లు వెచ్చించిందని చెప్పారు. ఎంపీ రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు కింద 20,878 మంది నిర్వాసితులయ్యారని, వారందరికీ పునరావాసం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.

# విజయ్ దివస్

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గురువారం బంగ్లాదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్నారు. విజయోత్సవ పరేడ్‌కు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న విదేశాధినేత కోవింద్ ఒక్కరే కావడం గమనార్హం. బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమకారులు, భారత సాయుధ బలగాల త్యాగాలను ప్రధాని మోదీ గుర్తు చేసుకొన్నారు. ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం దగ్గర అమరులకు నివాళులు అర్పించారు. గతేడాది విజయ్ దివస్ రోజు వెలిగించిన నాలుగు కాగడాలను యుద్ధ స్మారకం దగ్గర ఉన్న దివిటీలో వేశారు. ఈ కాగడాలను ఏడాదిపాటు యుద్ధంలో పాల్గొన్న సైనికుల గ్రామాల్లో ప్రదర్శించారు. 1971కి ముందు పాకిస్థాన్‌లో భాగంగా ఉన్న బంగ్లాదేశ్ పశ్చిమ పాకిస్థాన్ నుంచి విముక్తి కోసం ఉద్యమించింది. దీనికి భారత్ మద్దతునిచ్చింది. ఈ క్రమంలో భారత సైన్యం పాక్‌తో యుద్ధం చేసి విజయం సాధించింది. 1971 డిసెంబర్ 16న భారత సైన్యం, బంగ్లాదేశ్ ముక్తిబాహిని ఎదుట 93 వేల మంది పాక్ సైనికులు లొంగిపోయారు. ఫలితంగా బంగ్లాదేశ్ అవతరించింది. దీనికి గుర్తుగా ఏటా డిసెంబర్ 16ను విజయ్‌దివస్‌గా జరుపుతున్నారు. ఈ యుద్ధం లో 2,500 మంది భారత సైనికులు అమరులయ్యారు.

గర్వంగా ఉంది

విజయ్ దివస్ సందర్భంగా రామ్‌నాథ్ కోవింద్ 1971 నాటి మిగ్-21 యుద్ధ విమానం నమూనాను బంగ్లాదేశ్ రాష్ట్రపతి అబ్దుల్ హమీద్‌కు బహుమానంగా ఇచ్చారు. బాపూ బంగబంధు డిజిటల్ ఎగ్జిబిషన్‌ను కూడా కోవింద్ బహుమతిగా ఇచ్చారు. 1971 ఇండో-పాక్ యుద్ధం భారత సైన్యం చరిత్రలో సువర్ణాధ్యాయం అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

పార్లమెంట్ నివాళి

బంగ్లాదేశ్ విముక్తి పోరాట యోధులు, భారత సైన్యానికి పార్లమెంటు గురువారం ఘనంగా నివాళి అర్పించింది. స్వర్ణిమ్ విజయ్ దివస్ వేడుకలను కోల్‌కతాలోని భారత ఆర్మీ ఈస్టర్న్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ సైనికులు, అమరుల కుటుంబసభ్యులు ఇందులో పాల్గొన్నారు. పాక్‌పై యుద్ధంలో గెలుపునకు గుర్తుగా జమ్ములోని ఉధమ్‌పూర్ మిలిటరీ స్టేషన్‌లో నిర్మించిన స్వర్ణిమ్ విజయ్ ద్వారాన్ని యుద్ధ వీరులకు అంకితం ఇస్తున్నట్టు భారత ఆర్మీ ఉత్తర కమాండ్ ప్రకటించింది.

పరేడ్‌లో భారత సైన్యం

బంగ్లాదేశ్ విజయోత్సవ పరేడ్‌లో భారతదేశ త్రివిధ దళాల నుంచి 122 మంది సైనికులతో కూడిన బృందం కూడా పాల్గొన్నది. వింగ్ కమాండర్ ఆశా జ్యోతిర్మయి బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన సైనికులతో కలిసి స్కైడైవింగ్ విన్యాసాలు చేశారు. భారత సైనికులకు నివాళులు అర్పించారు. ఇండియాతో పాటు రష్యా, భూటాన్‌కు చెందిన సైనికుల బృందాలు కూడా ఈ పరేడ్‌లో పాల్గొన్నాయి. విదేశాలకు చెందిన సైనిక బృందాలు బంగ్లాదేశ్ విజయోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇదే తొలిసారి.

# హరితహారానికి 'హరిత నిధి'

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నర్సరీల ఏర్పాటు, విరివిగా మొక్కలు నాటడం, మొక్కల సంరక్షణతోపాటు హరితహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి నిధి వినియోగానికి పీసీసీఎఫ్ ప్రతిపాదనలు స్వీకరించాలని, వాటిని రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదించాలని సూచించింది. ప్రతి ఏటా ఆగస్టు నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని పేర్కొంది. మూడు నెలలకోసారి రాష్ట్రస్థాయి కమిటీ సమావేశం కావాలని, అవసరమైన నిధులు విడుదల చేయాలని తెలిపింది. నిధుల విడుదలకు కమిటీ వైస్ చైర్‌పర్సన్, కన్వీనర్ సంతకాలు తప్పనిసరి అని స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితుల్లో పీసీసీఎఫకు నిధులు విడుదల చేసే అధికారం ఉందని పేర్కొంది. ప్రతి ఏటా ఈ నిధిపై ఆడిట్ ఉంటుందని, అటవీశాఖ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని వివరించింది. ఇక హరిత నిధిలో 2 శాతాన్ని పరిపాలన చార్జీల కింద అటవీ శాఖ వినియోగించుకోవచ్చని తెలిపింది. సమర్థమైన పాలన, అత్యాధునిక సాంకేతికత వినియోగానికి వాటిని ఖర్చు చేయాలని సూచించింది.

## అధినేత అడుగుజాడల్లో..
# కేటీఆర్ కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్షేత్రంలోకి వెళ్లి ప్రచారం నిర్వహించటం.. గెలుపు బావుటా ఎగురవేయటంలో కీలకభూమిక పోషించారు. రికార్డు స్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు కావడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి కావటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దేశరాజధాని ఢిల్లీలోనూ పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థల సేకరణ, భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించటంలో తనదైన పాత్ర పోషించారు.

అధినేత వ్యూహం, వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యాచరణ

ఇటీవలే పార్టీ ద్విదశాబ్ది మైలురాయిని దిగ్విజయంగా దాటిపోయింది. ఈ ప్రయాణం సుదీర్ఘకాలం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ వ్యూహాన్ని రచించారు. దీనికి కార్యరూపం ఇవ్వడంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు, అధినేతకు మధ్య బలమైన వారధి నిర్మిస్తున్నారు. పార్టీ సోషల్ మీడియా వింగ్‌ను ఏర్పాటు చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు ప్రాధాన్యం ఇవ్వటంలో కేటీఆర్ ఎప్పుడూ ముందుంటారు. యువ నేతలతో ఎంత కలివిడిగా ఉంటారో సీనియర్లు, పెద్దనాయకులతో కూడా అంతే సఖ్యతతో మెలగుతారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన కార్యకర్తలకు, ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన నాయకులకు మధ్య సమన్వయం నెలకొల్పటంతో అనైక్యతకు తావులేకుండా పార్టీ ముందుకు వెళ్తున్నది.

## నిరుపేద వివాహానికి ఆర్థిక సహాయం చేసిన గ్రంథాలయ చైర్మన్ డా: చంద్రశేఖర్ గౌడ్



జగిత్యాల, డిసెంబర్16 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కొల్వాయి గ్రామానికి చెందిన నిరుపేదరాలు గాజర్ల శైలజ వివాహానికి స్వర్గీయ గొల్లపల్లి రాజాగౌడ్ సుశీల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా: గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆర్థిక సహాయం చేశారు. గాజర్ల శైలజ తండ్రి శంకరయ్య గౌడ్ కొన్నేళ్ల క్రితం మరణించడంతో ఇంటి భారం గాజర్ల జమున తల్లి పైన పడడంతో కూతురు వివాహానికి డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ను కలవడంతో స్పందిస్తూ పదివేల రూపాయలు వివాహానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ భూసారపు శ్రీనివాస్ గౌడ్ కొల్వాయి మాజీ ఎంపీటీసీ చెట్ల శ్రీనివాస్ మోత్కూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ నియామకంలో వివక్ష ఎందుకు?: కేవీపీఎస్

హైదరాబాద్, డిసెంబరు 16: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకంలో ప్రభుత్వం ఎందుకు వివక్ష చూపుతోందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ప్రశ్నించింది. మూడు కార్పొరేషన్లకు చైర్మన్‌లను నియమించిన ప్రభుత్వం.. అదే తరహాలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్‌ను నియమించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అన్ని జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని.. తక్షణమే కమిషన్‌కి చైర్మన్, సభ్యులను నియమించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్ వెస్లీ, స్కైలాబ్ డిమాండ్ చేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## వైద్య సిబ్బందికి సన్మానం



కొడిమ్యాల, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామ హెల్త్ సెంటర్ జాతీయ స్థాయి అవార్డు కు తెలంగాణ రాష్ట్రంనుండి ఏకైక బెస్ట్ హెల్త్ వెల్ నెస్ సెంటర్ గా ఎంపిక కాగా ఎం ఎల్ హెచ్ పి, వందన, ఏ ఎన్ ఎం, సంధ్యారాణి, ఆశా వర్కర్ రూప 14 వ తేదీన ఢీల్లీలో అవార్డు తీసుకుని వచ్చినందున గురువారం రోజున మండల పరిషత్ అధ్యక్షురాలు మేనేని స్వర్ణలత కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది ని శాలువాలతో ఘణంగా సన్మానించి, స్వీట్ తినిపించి అభినందించారు ఎంపీపీ మాట్లాడుతూ ఆజాదిక అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశం మొత్తం లో సర్వే జరిపించగా తెలంగాణ రాష్ట్రం నుండి కొడిమ్యాల మండలం పూడూరు గ్రామం బెస్ట్ హెల్త్ వెల్ నెస్ సెంటర్ గా ఎంపిక కావడం మన మండలానికి గర్వకారణమన్నారుప్రాణాలను సైతం లెక్కచేయకుండా కోవిడ్-19 సమయంలో మీరు చేసిన సేవలకు దక్కిన అరుదైన గౌరవమన్నారుఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,ఆర్,బి,యస్, మండల అధ్యక్షుడు అంకం రాజేశం,అజయ్ రెడ్డి,మొగిలి రాకేష్, వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, సి హెచ్ వో, రాజశేఖర్, కృష్ణ ప్రసాద్, సూపర్వైజర్లు సరోజ, విజయలక్ష్మి, లచ్చయ్య, వి ష్ణు వర్ధన్, పూలమ్మ, స్వప్న, నైదా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతిపక్షాలే అడ్డంకులు: ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ప్రగతి నిరోధకులుగా మారిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రెచ్చగొట్టడం తప్ప అభివృద్ధి తెలియదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల మహబూబ్ నగర్ కరీంనగర్ ప్రాంతాల్లో రోడ్డు వెడల్పులో భాగంగా వీధి వ్యాపారులకు ఇబ్బందుల్లేకుండ చేశారని అదే తరహాలో జగిత్యాలలో నిర్మాణాలు చేపడుతుంటే వీధి వ్యాపారులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయం కోసం వీధి వ్యాపారులను బలి చేయటం తగదని పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఏ మాత్రం ఆలోచన చేయకుండ ప్రగతిని అడ్డుకోవటం సరికాదని మండిపడ్డారు. వీధి వ్యాపారులకు సంబంధించి ప్రతి సమాచారం వీడియో ఫోటోలతో సహా తమ వద్ద సమాచారం ఉందని ఎవరూ అధైర్యపడొద్దని ప్రభుత్వమే ఆరవై వేలతో వీధి వ్యాపారులకు షటర్స్ నిర్మిస్తున్నామని రాజకీయం కోసం విద్వేషాలు రెచ్చగొట్టే వారి మాటలు నమ్మి గోసపడొద్దని పేర్కొన్నారు. ధర్నాలు చేసే బీజేపీ నాయకులు జిల్లాకు ఒక్క నవోదయ కళాశాల గాని ఒక్క మెడికల్ కళాశాల గాని తీసుకురావాలని సవాల్ విసిరారు. జగిత్యాల మునిసిపాలిటి కాంగ్రెస్ హాయంలో అక్రమ నిర్మాణాల సంగతేంటో ప్రజలందరికి తెలుసని ఎద్దేవా చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీధి వ్యాపారులతో మాట్లాడుతు రాజకీయంగా ఉసిగొల్పే వారి మాటలు నమ్మి ఇబ్బందులకు గురి కావద్దని రాష్ట్ర ప్రభుత్వం తాను అండగా నిలుస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఎఎంసీ వైస్ చైర్మన్ మోసిన్ కౌన్సిలర్లు చుక్క నవీన్ అల్లె గంగసాగర్ కప్పల శ్రీకాంత్ క్యాదాసు నవీన్ కో-ఆప్షన్ మెంబర్ రియాజ్ మామ నాయకులు ముఖేష్ కన్నా అలిశెట్టి వేణు మతిన్ కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్తను వేరువేరుగా సేకరించాలి: ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజాపాలన : తడిపొడి చెత్తను వేరువేరుగా సేకలించాలని ఎంపిడిఓ వెంకట్రావ్ గౌడ్ సూచించారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని కల్ ఖోడా, పెద్దాపూర్, సిరిపురం, రావులపల్లి గ్రామాలలో ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మితో కలిసి తడిపొడి చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. తడి చెత్త పొడి చేత తీసుకునే ముందు వేరు చేసి తీసుకోవాలని పేర్కొన్నారు. తడి చెత్తతో ఎరువు తయారు చేసుకోవాలని సూచించారు. పొడి చెత్తలోని వ్యర్థాలు అమ్మి నిధులు సమ కూర్చుకోవాలని ఎంపీడీఓ ఎస్బిఎం కో ఆర్డినేటర్ సర్పంచ్ లకు టెక్నికల్ అసిస్టెంట్ లకు కార్యదర్శులు కు తెలిపారు. అనంతరం నర్సరీలు బ్యాగు ఫిల్లింగ్ మనకు ఇచ్చిన టార్గెట్ ఇంకను పూర్తి చేయనందున అసహనం వ్యక్తం చేశారు. 2 రోజులలో 15000 బ్యాగు ఫిల్లింగ్ పూర్తి చేయాలని విత్తనాలు నాటించాలని అదేశించారు. మిగిలిపోయిన క్రిమిటోరియం పనులు నెల ఆఖరి వరకు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు స్పష్టం చేశారు. పల్లె ప్రకృతి అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు ట్యాంకర్ తో నీళ్ళు పెట్టాలని మొక్కలు ఎండి పోయిన చోట రీప్లేస్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ అంజి రెడ్డి, సర్పంచ్ శివకుమార్, ఉమ రాణి గోపాల్ రెడ్డి, టిఏలు బలవంత రెడ్డి , పురుషోత్తమ కార్యదర్శి రవి, స్వప్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ మద్దతు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 16 ప్రజా ప్రతినిధి : బ్యాంకులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆఖిల భారత బ్యాంకులు బంద్ 20201 డిసెంబర్ 16,17న యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్?బీయూ) పిలుపు మేరకు బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు జిల్లా ఉపాధ్యక్షుడు పెంద్యాలబ్రహ్మయ్య... మాట్లాడుతు దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగం బ్యాంకులు అయిన %ఎాదీ×% వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే నెపంతో అదానీ క్యాపిటల్తో ఇటీవల ఒక వ్యాపార ఒప్పందాన్ని కుదుర్చుకుంది.సూమారు46 కోట్ల మంది ఖాతాదారులు, 22 వేల శాఖలున్న ఎసిబిఐ వ్యవసాయ విస్తరణ కోసం కేవలం 63 శాఖలు ఉన్న అదానీ క్యాపిటల్ సాయం కోరడమే దేశంలో విడ్డూరం.ఎసిబిఐ రంగం విశాలమైన కారిడార్లోకి కార్పొరేట్ అదానీకి ప్రవేశం కల్పించడం వెనక పెద్ద కుట్రే దాగి ఉంది. అదానీ స్టేట్ బ్యాంక్ ప్రతిష్టను ఉపయోగించుకుని వివిధ అభివృద్ధి ఏరియాల్లోకి చొరబడేందుకు యత్నిస్తున్నారు. దీనికి మోడీ అన్ని విధాలా సహకరిస్తున్నారు.మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయడం వల్ల ఆగ్రహంగా ఉన్న కార్పొరేట్లను బుజ్జగించేందుకు మోడీ ఆయన బ్యాంకుల ప్రైవేటీకరణ, సహకార బ్యాంకుల ధ్వంసానికి నేడు పూనుకున్నారు.ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని భావిస్తున్న బ్యాంకుల ప్రైవేటీకరణ బిల్లు చాలా ప్రమాదకరమైనది. నాటి బ్యాంకుల జాతీయాకరణ చట్టానికి చేయతలపెట్టిన సవరణలు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ కు మరణ శాసనంగా పరిణమించనున్నాయి. లిప్రభుత్వ రంగ బ్యాంకులను ఎప్పుడు తలచుకుంటే అప్పుడు ప్రైవేటీకరించే అధికారాన్ని ఇది కేంద్ర ప్రభుత్వానికి దఖలుపరుస్తుంది. ప్రైవేట్ బ్యాంకుల్లో 74 శాతం వరకు విదేశీ ఈక్విటీని ఇది అనుమతిస్తుందిలి. విదేశీ పెట్టుబడి ఆధిపత్యంలోని బ్యాంకు ఎలా ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక వైఖరితో ఉంటుందో త్రిసూర్లోని %జూదీ% బ్యాంకు ఒక ఉదాహరణ..అందువల్ల దేశ ప్రజల, భవిష్యత్తుకోసం జరిగే ఈ రెండు రోజుల సమ్మెకు సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## వ్యాక్సినేషన్ ను పరిశీలించిన తహసీల్దార్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16( ప్రజాపాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామంలో జరుగుతున్న వాక్సినేషన్ కార్యక్రమాన్ని తహశీల్దార్ రమేష్ గారు , ఎంపీడీవో ప్రభు పరిశీలించారు.వాక్సినేషన్ తొందరగా పూర్తి చేయాలని సూచించారు ఏ ఎన్ ఎం విజయ కుమారి, అంగన్వాడి కార్యకర్తలు పద్మ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, డిసెంబర్, 16 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ కృష్ణానగర్ కి చెందిన గుండారపు రమేష్ కాలు ఇన్ఫెక్షన్ శస్త్ర చికిత్స నిమిత్తం అర్థికస్తోమత లేక బాధపడుతుండగా విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా సమస్యను ముఖ్యమంత్రి కి తెలియజేయగా ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన 3 లక్షల ఎల్ఓసి ని ఎమ్మెల్యే క్వార్టర్ లో రమేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేసినారు. అనంతరం చికిత్సకు 3 లక్షల ఎల్ఓసి మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే కు రమేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్, చుక్క నవీన్, అల్లే గంగసాగర్, క్యాదాసు నవీన్, నాయకులు భగోజి ముఖేష్ ఖన్నా,యం ఏ అరీఫ్, కో ఆప్షన్ మెంబర్ రియాజ్ మామా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాబా దత్తాత్రేయ గణపతి నందీశ్వర శిఖర ప్రతిష్ఠాపన మహెూత్సవం



వికారాబాద్ బ్యూరో 16 డిసెంబర్ ప్రజాపాలన : జిల్లాలోని నవాబ్ పేట మండలం ఎల్లకొండ గ్రామ శివారులో పులి కుంట గుట్ట ప్రాంతంలో సాయిబాబా దత్తాత్రేయ గణపతి నందీశ్వర విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక హెూమాలు గురువారం నిర్వహించారు. వేద పండితుల మంత్రాలతో గ్రామాలన్నీ మార్మోగాయి. సర్పంచుల సంఘం అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది భక్తులకు భోజన వసతి కల్పించారు. శనివారం విగ్రహ ప్రతిష్టాపన జరుగనున్నందున జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని ప్రజానీకంలో కాకుండా వివిధ జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ రెండో వార్షికోత్సవ మహెూత్సవము విజయవంతం చేయండి :వెంకట్ రెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి :అబ్దుల్లాపూర్మెట్ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ హైదరాబాద్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ, తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవం విజయవంతం చేయాలని కోరుతూ, తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకట్ రెడ్డి, తెలిపారు, తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్, రెండవ వార్షికోత్సవం విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు తెలంగాణ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ రెండు సంవత్సరాల విజయవంతం కావడానికి మతోటి డ్రైవర్లు సోదరులు మ సహెూదరులు రెండు సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులను అధిగమించింది, కరోనా లాంటి అతి కిష్ట సమయంలో డ్రైవర్ కుటుంబాలను అండగా నిలబడటం జరిగింది, ఇంక ముందు కూడా తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ కమిటీ నెంబర్స్ డ్రైవర్లు లకు అండగా ఉంటామని తెలిపారు, 2వ వార్షికోత్సవ మీటింగ్ ఏఐటియుసి ఆఫీస్ నారాయణ రెడ్డి భవన్ నారాయణగూడ హిమాయత్ నగర్ హైదరాబాద్ లో ఉదయం 10 గంటలకు 18 వ తారీకు 12వ నెల 2021 రోజున రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుని మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మతోటి డ్రైవర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, టిడిఓఎ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకట్ రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## అ ఆలు

యావర్ రోడ్డులోని జవహర్ టాకీస్‌లో సాయంత్రం కాగానే "నమో వెంకటేశా, నమో తిరుమలేశా" అనే రికార్డు వేసేవారు. సినిమా ప్రారంభమవు తున్నది. రండి చూడండి అని అది పిలిచినట్టుగా ఉండేది. "వాతాపి గణపతిం భజే, సంవరణ సంవరా ప్రియా వాతాపి గణపతిం భజే" అనే పాట, నమో వెంకటేశా అనే పాట సినిమా ప్రారంభానికి ముందు కొన్నేళ్ళపాటు వినిపించేవారు.

కొత్త సినిమా వచ్చిందంటే పెద్ద పోస్టర్‌ను బ్యానర్‌కు అతికించి ఇద్దరు ముందుకు నడుస్తుంటే నాలుగు డప్పులు ఆ వెంట రిక్షాలో మైకులో "నేడే చూడండి" అనే ప్రకటనతో ఊరంతా తిరిగేవారు. కొన్ని సినిమాలకు కథా సంగ్రాహం సగం అచ్చువేసి మిగతా కథ వెండితెరపై చూడండి అని కరపత్రాలు పంచేవారు. అవి ఎగబడి తీసుకునేవాళ్ళం. కొత్తగా వచ్చిన బీడీలను తాగాలని ఇలాగే మైకులో అరుస్తూ కొన్ని బీడీలు ఉచితంగా ఇస్తూ వెళ్ళేవారు.

మా ఇంటి పక్కన గల ఖాళీ స్థలంలో రేచపల్లివారి కర్ర డిపో ఉండేది. రేచపల్లి చుట్టూత అడవులు నరికి టేకు మొద్దులు వందలకొద్ది అక్కడ పడేసేవారు. మేము వాటి తోడుక సరాతంతో తీసుకొని వచ్చేవాళ్ళం. ఆ తోడుకలు పొయ్యిలోకి పనికివచ్చేవి. తోడుక తీస్తే టేకుమొద్దులు పర్రెలు, నెర్రెలు బాసి రెండుగా పగిలిపోతాయని కోపానికి వచ్చేవారు. డాబా ఇల్లు కట్టడం ఆనాడు సాంఘిక హోదాకు చిహ్నం. మా బంధువుల్లో ఒకరు డాబా వేసుకున్నారు. దాంతో వారింటిపేరు బంగ్లా బోగోల్లు అని పిలిచే వాళ్లు. మా ఇంటి ముందున్న బుకోళ్ల సున్నం, గానుగ కట్టించి డంగు సున్నంతో గోడలు పెట్టి, తారస ఇటుకతో డాబా కట్టుకున్నారు. చాలా అందంగా వుండేది. బయటి గోడలకు చేసిన పూత తెల్లగా అద్దంలా పాల రాయిలా మెరిసిపోతుండేది. స్కూలుకు, మార్కెట్‌కు పోతూ వస్తూ ఆ గోడలను ముట్టుకోవాలనిపించేది. ఇంటి పేరు వదిలేసి బుక లక్ష్మీనరసయ్య అని పిలిచేవారు. అతడు తహసిల్ ఆఫీసులో పేష్కార్‌గా పనిచేస్తుండే వాడు. ఆ ఇంటికి పెట్టిన కట్టె అంతా రేచిపెల్లి వెంకటరెడ్డి కట్టె డిపో నుండి రాత్రికి రాత్రి తరలించుకొని దాచుకున్నదే అని మా మామ, తాత తిడుతుండే వాళ్లు. బాగా లంచాలు గుంజి ఇల్లు కట్టిండని ఆడిపోసుకునే వాళ్లు. మనకు ఆ టేకు దూలాలు అబ్బకపాయె గదా అని బాధపడేవాళ్లు. అవి ఎత్తుకొచ్చినా దాచుకొను స్థలం లేదు. ఎత్తుకొచ్చి ఏం జేయాలి? వున్న జాగంతా రెండు ఇల్లు ఆక్రమించాయి. మళ్లీ ఇల్లు కడితేనే టేకు కర్ర అవసరం. అలా మరికొందరు కూడా రాత్రికి రాత్రి టేకు దూలాలను దాటించేసి ఇల్లకు వాడుకున్నారు. టేకు కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి చెప్పిన దానికన్నా ఎన్నో రెట్లు అడవిని నరికారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## అనారోగ్య కుటుంబానికి 2 లక్షల 50 వేల ఎల్.ఓ.సి: సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి). : వెల్గటూర్ మండలం



రాజారాంపల్లె గ్రామానికి చెందిన యు.గంగయ్య అనారోగ్యం తో బాధపడుతు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలవగా తక్షణమే స్పందించిన మంత్రి గంగయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని ముందస్తు వైద్యం కోసం వారికి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం 2.50 లక్షల రూపాయల ఎల్.వో సి.ని గురువారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులని కుటుంబ సభ్యులకు మంత్రి కొప్పుల అందించారు. ఈ సందర్భంగా గంగయ్య కుటుంబ సభ్యులు మరియు రాజారామ్ పల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శేఖర్,వెల్గటూర్ మండల తెరాస మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నెన్నెల ఎస్ఐ, బెల్లంపల్లి రూరల్ సిఐ పై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన జంబి శ్రీనివాస్



బెల్లంపల్లి: డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ డివిజన్లోని నెన్నేల ఎస్ఐ , బెల్లంపల్లి సిఐలు దళితుల మైన మా కుటుంబం పై కక్షగట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులు పెట్టి మహిళలు అని కూడా చూడకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మా కుటుంబాన్ని వేధిస్తున్న వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి తొలగించి తక్షణమే చర్యలు తీసుకోవాలని గురువారం నాడు న్యూఢిల్లీలో కేంద్ర టూరిజం మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో కలిసి విజ్ఞాపన పత్రం అందజేసినట్లు నెన్నెలకు చెందిన జెంబీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జెంబి శ్రీనివాస్ "ప్రజా పాలన"ప్రతినిధితో చరవాణి లో మాట్లాడుతూ విజ్ఞాపన పత్రాన్ని తీసుకొనిసానుకూలంగ స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర పోలీస్ అత్యున్నత అధికారి కి మరియు రామగుండము సి పి తో మాట్లాడి నెన్నల్ ఎస్ ఐ , బెల్లంపల్లి రూరల్ సి ఐ ల పై చర్య లు తీసుకునేలా, గిరిజనులు అయిన మాకు న్యాయం జరుగేటట్టు చూస్తాను అని హామీ ఇవ్వటం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.

## కామ్రేడ్ అరి పెల్లి రామస్వామి ఆకస్మిక మృతి



బెల్లంపల్లి: డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్షిప్ క్ చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ అరిపెల్లి రామస్వామి గురువారం నాడు ఆకస్మికంగా మృతి చెందటం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని జిల్లా కార్యవర్గ సభ్యుడు మామిడాల రాజేశం అన్నారు. రామస్వామి స్వగృహంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరిపెల్లి రామస్వామి బ్రతికి ఉన్నంత వరకు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నీతి నిజాయితీతో పని చేసేవాడిని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి: అడిషనల్ సిడిపిఓ వీరభద్రమ్మ



మధిర డిసెంబరు 16 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండల దెందుకూరు గ్రామంపిల్లలను దత్తత తీసుకునే వారు చట్టబద్ధంగా తీసుకోవాలని మధిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అడిషనల్ సిడిపిఓ వీరభద్రమ్మ పేర్కొన్నారు. గురువారం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా శిశు సంక్షేమ మరియు దివ్యాంగుల, వయోవృద్ధులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లలను దత్తత తీసుకునే వారు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత సంస్థ ద్వారా దరఖాస్తు చేసుకొని వారి ద్వారానే చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవాలని ఆమె కోరారు. దీని వల్ల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆమె అన్నారు. ఎవరైనా అక్రమంగా దత్తతు తీసుకుంటే చట్టపరంగా తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కుడుముల విజయభాస్కర్ రెడ్డి దెందుకూరు వైద్యులు శశిధర్ అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది సోషల్ వర్కర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఖేడ్ లో పిఎంజిఎస్.వై. రోడ్ల జాతీయ నాణ్యత నిపుణులు బినయ్ కుమార్ సిన్హా తనిఖీలు



హైదరాబాద్ 16 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ( పి.యం.జి.ఎస్.వై) పథకం కింద నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ పరిధిలో మంజూరైన పలు రోడ్ల నాణ్యతను జాతీయ నాణ్యత నిపుణులు బినయ్ కుమార్ సిన్హా తనిఖీ చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మండలం మరియు నాగల్ గిద్ద మండల పరిధిలో ప్రగతి లో ఉన్న ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా మంజూరైన పలు రోడ్ల నాణ్యతను జాతీయ నాణ్యత నిపుణులు బినయ్ కుమార్ సిన్హా బేస్తవారం నాడు తనిఖీ చేశారు. మంగల్ పేట పిడబ్ల్యుడి రోడ్డు నుండి గునుగులకుంట తాండా వయా నమిలెమెట్టు పోతన్ పల్లి, మద్వార్ 6.74 కిమీ రోడ్డు మరియు కరాస్ గుర్తి పిడబ్ల్యుడి రోడ్డు నుండి కర్నాటక బార్డర్ వయా మోర్గి షాపూర్ 6.5 కిమీ రోడ్లను తనిఖీ చేశారు. మెటల్ బిటి గ్రావెల్ షోల్డర్ల నాణ్యతను డెన్సిటీ తేమ గ్రెడేషన్ మొదలగు వివిధ రకాల టెస్టు లను క్షేత్ర స్థాయిలో పరిక్షించారు. అంగ్రిమెట్ కాలపరిమితి లోపు పని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. బోర్గి లోని క్వాలిటీ కంట్రోల్ లాబోరేటరిని తనిఖీ చేశారు. సైట్ ఇంజనీర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.కొండయ్య , అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్ కుమార్, క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఇంజనీర్ శశిధర్ రెడ్డి, రోషన్ రెడ్డి, నర్సింహా రెడ్డి సిబ్బంది వెంట ఉన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి సాధించాలి: నేలకొండపల్లి ఎంపిడిఓ. ఎం.చంద్రశేఖర్..



పాలేరు డిసెంబర్ 16. (ప్రజాపాలన ప్రతినిధి): మహిళలు స్వయం ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి సాధించాలని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలపరిధిలోని చెరువుమాధారం గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం సహకారంతో జాగృతి యువతీ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు నెలల ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకుని పట్టుదలతో శిక్షణ పొంది తద్వారా అభివృద్ధి చెంది పదిమందికి ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పి.శ్రీనివాస్, జాగృతి యువతి మండలి అధ్యక్షురాలు పగడాల కల్యాణి, జక్కుల వెంకటరమణ, నాన్న స్వచ్ఛంద సభ్యులు మాధవి, రవి, ఎన్. వై. కె వాలంటీర్ సుధీర్, టైలరింగ్ టీచర్ యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత టెక్నాలజీ ఛాలెంజ్ లో భాగంగా విద్యార్థుల సందర్శన



కోరుట్ల, డిసెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): స్వచ్ఛ సర్వేక్షన్–2022 లో భాగమైన స్వచ్ఛత టెక్నాలజీ ఛాలెంజ్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కోరుట్ల పట్టణ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఫీకల్ శ్లడ్జ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించి దానిలో ఎరువుల తయారీ ఏ విధంగా జరుగుతుంది మరియు దానికి సంబంధించిన ఇతర విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోకోరుట్ల మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ డి. గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నరు.

## కొండముచ్చు ని పట్టుకున్న విసన్నపేట ప్రత్యేక టీం



మధిరడిసెంబర్16 ప్రజా పాలన ప్రతినిధి :మధిర ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి కనిపించిన వారి పై దాడి చేసిన కొండముచ్చు ను విసన్నపేట ప్రత్యేక బృందం చే మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ మరియు కమిషనర్ రమాదేవి ఆదేశాల మేరకు సైదా నాయక్ ఆధ్వర్యంలో విస్సన్నపేట బృందం ప్రత్యేక వలలు తో ఎట్టకేలకు కొండముచ్చులు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు ఉదయం గోల్డ్ స్పాట్ సుబ్బారావు గోడౌన్ వెనుక ఖాళీ స్థలంలో కొండముచ్చు ని పట్టుకున్న విస్సన్నపేట ప్రత్యేక టీం. గత పది రోజుల నుండి ప్రజల పై దాడి చేస్తున్న కొండముచ్చు లను పట్టుకునేందుకు శ్రమించిన మున్సిపాలిటీ పాలకమండలి ఎట్టకేలకు కొండముచ్చు లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పాలకమండలి కి ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## మధిరలో కోణార్క్ ఎక్స్ప్రెస్ లో గంజాయి పట్టివేత



మధిర డిసెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో కోణార్క్ ఎక్స్ప్రెస్ నందు మధిర రైల్వే స్టేషన్ నుండి ఖమ్మం రైల్వే స్టేషన్ మధ్య అన్ని బోగీలను తనిఖీలు నిర్వహిస్తుండగా ఏసీ కోచ్ లోని %దీ%5 సీట్ నెంబర్ 21 వద్దఉన్న వ్యక్తి సాహూ %ం/శీ% రామ హరి సాహూ, 22 సంవత్సరాలు, ఈరోజు బరంపురం నుండి 27 కిలోల గంజాయి ను తీసుకొని ముంబాయిలో అవసరమైన వారికి ఎక్కువ రేటుకి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని అనే ఉద్దేశంతో .బరంపూర్ నుండి ముంబైకు ప్రయాణిస్తుండగా ఖమ్మం దగ్గరికి వచ్చేటప్పటికి పోలీసు వారు అనుమానంతో తనిఖీ చేసి నన్ను పట్టుకున్నారు. వెంటనే ఖమ్మం రైల్వే స్టేషన్ నందు దించి నారు. అతని వద్ద ఉన్న 2 బ్యాగుల నందు మొత్తం నాలుగు ప్యాకెట్లు ఒక్కటి సుమారు 6.5 కిలోలునందు సుమారు 27 కేజీల పాక్షికంగా ఎండిన గంజాయి ఉన్నది. దీనిని స్వాధీనం చేసుకొని కేసు రిజిస్టర్ చేసి పైన చెప్పిన వ్యక్తిని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడమైనదిఇట్టి గంజాయి విలువ సుమారుగా ఏడు లక్షలు గా ఉన్నది. పై అధికారులు అందరినీ ఎస్పి మరియు డిఎస్పీ గారు అభినందించారు.

## శాంతి నిలయానికి అయ్యప్ప స్వాములు అరటి పండ్లు అందజేత



బోనకల్, డిసెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ నివాసి అయిన అయ్యప్ప మాలాధారణ వేసిన అవునూరి కిరణ్ స్వామి తన పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని శాంతి నిలయం లో ఉన్న వికలాంగులకు అయ్యప్ప స్వాముల తో పాటు వచ్చి అరటిపండు లు అందజేశారు. కిరణ్ స్వామి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారి దీవెనలు ఎప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రావినూతల అయ్యప్ప స్వాములు బాణోత్ గోపి స్వామి, సోమనబోయిన త్రినేష్, శివాజీ నరేష్, నాగరాజు, విక్రమ్ ,శ్రీనివాస్, ఇమ్రాన్, మరియు శాంతి నిలయం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమం జరిగింది సుమారు ఆరు గంటల పాటు జరిగిన ఈ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది పూజ కార్యక్రమాన్ని తాండూరు శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి గెలిపించారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఎం నారాయణ రావు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళాకారులు పాడిన పాటలు అందరిని ఆకర్షించాయి సుమారు ఆరు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది తాండూరు పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు అన్నదానం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తెలంగాణ జన సమితి సోమశేఖర్ కాంగ్రెస్ ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ కౌన్సిలర్ ప్రభాకర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింలు మాజీ మున్సిపల్ చైర్మన్ గేల్ సునీత సంపత్ తదితరులు పాల్గొన్నారు



## డిజైనర్ టాప్ తో టాప్ లేపిన ఈషా



ఓవైపు సినిమాలు .. మరోవైపు వెబ్ సిరీస్ లతో కెరీర్ బండిని నడిపించేస్తోంది తెలుగమ్మాయ్ ఇషారెబ్బా. తెలుగులో అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నా అటు మలయాళం.. తమిళంలోనూ నెమ్మదిగా ప్రణాళికల్ని విస్తరించి సక్సెసవుతోంది. కలర్స్ స్వాతి- బిందుమాధవి తరహాలోనే ఇషా రెబ్బా ఇరుగు పొరుగు భాషల్లో పెద్ద కెరీర్ ని ఆశిస్తోంది. స్టార్ల సినిమాల్లో అవకాశాల్ని అందుకుంటోంది. ఎన్టీఆర్ అరవింద సమేత వంటి భారీ సినిమాలో నటించిన ఈ బ్యూటీకి ఇరుగు పొరుగునా క్రేజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. తెలుగు సినిమాల్లో వేగంగా ఆఫర్లు అందుకోలేక ఈషా రెబ్బా ఇబ్బంది పడింది. ఆ క్రమంలోనే ఓటీటీ కంటెంట్ పైనా దృష్టి సారించింది. ఇంతకుముందు పిట్ట కథలు-%3 రోజెస్ వంటి %ాు% సిరీస్ లతో నటిగా నిరూపించుకుంది. అలాగే మలయాళంలోను ఈషా అడుగుపెట్టింది. ఇటీవలే తన తొలి మలయాళ చిత్రం ఒట్టు షూటింగ్ ను ఈషా రెబ్బా ముగించింది. ఈ చిత్రంలో అరవింద్ స్వామి ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. మలయాళంలో నా తొలి అరంగేట్రం... ఈ చిత్రం షూటింగ్ లో నాకు లభించిన అత్యంత ఎగ్జయిటింగ్ ఎక్స్ పీరియెన్స్ ని మరువలేను! అని ఈషా ట్వీట్ చేసింది. ఈషా రెబ్బా ఇన్ స్టాగ్రామ్ క్వీన్ గానూ ప్రజాదరణ పొందుతోంది. ఈ వేదికపై ఈషా రెండు మిలియన్ల మంది ఫాలోవర్లను సంపాదించుకుంది. అందుకు తగ్గట్టే నిరంతరం స్పెషల్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ హీట్ పెంచుతోంది. ఇషారెబ్బా తాజాగా షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ యువతరంలో వైరల్ గా మారుతోంది. రెడ్ కలర్ మకమల్ టాప్.. బ్లాక్ ట్రాక్ ఫ్యాంట్ లో ఈషా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇది ఆన్ లొకేషన్ షూట్ సమయంలో క్లిక్ అని అర్థమవుతోంది. రెడ్ డిజైనర్ టాప్ కి తగ్గట్టుగా మెడలో నెక్లెస్.. చెవి జూకాలు.. పాపిడి బొట్టు ను అలంకరించుని ఎంతో అందంగా కనిపిస్తోంది.

## భీమ్లా నాయక్" షూట్ పై లేటెస్ట్ అప్డేట్..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటిలు ప్రధాన పాత్రల్లో దర్శకుడు సాగర్ కె చంద్ర తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భీమ్లా నాయక్". భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ ని జరుపుకుంటుంది. మరి వచ్చే ఏడాది సంక్రాంతి రేస్ లో రిలీజ్ కి రెడీ అవుతున్న ఈ సినిమా షూటింగ్ పై లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. ఈ చిత్రం వికారాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతుందట. మరి ఈ షూట్ లో పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటి లు కూడా పాల్గొంటున్నట్టు తెలుస్తుంది. మరి ఇంకా ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది ఇది అయ్యి అనుకున్న సమయానికే వస్తుందా లేదా అనేది చూడాలి. ఇక ఈ చిత్రంలో నిత్యా మీనన్ మరియు సంయుక్త మీనన్ లు హీరోయిన్స్ గా నటించగా థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

# అల డే వన్ రికార్డుల్ని పుష్ప బ్రేక్ చేస్తాడా?



అల్లు అర్జున్ కెరీర్ బెస్ట్ హిట్ గా నిలిచింది అల వైకుంఠపురములో చిత్రం. ఆ సినిమా చాలా ఏరియాల పాత రికార్డుల్ని బ్రేక్ చేసింది. అయితే ఇప్పుడు ఆ రికార్డుల్ని పుష్ప వేటాడుతాడా? అంటే చెప్పలేని పరిస్థితి. నైజాంలో రికార్డులకు ఆస్కారం ఉన్నా కానీ .. ఏపీలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. డిసెంబర్ 17న పుష్ప ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తెలుగు-తమిళం-హిందీ-మలయాళం-కన్నడలో ఈ చిత్రం విడుదలవుతోంది. అడ్వాన్స్ బుకింగ్ లతో రెండు రాష్ట్రాలు సహా అమెరికాలోనూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల మోత మోగుతోంది. అయితే ట్రేడ్ అనాలిసిస్ ప్రకారం.. అల వైకుంఠపురములో మొదటి రోజు కలెక్షన్స్ ని పుష్ప- ది రైజ్ అధిగమించకపోవ్చని అంచనా. అల వైకుంఠపురములో చిత్రం మొదటి రోజు నైజామ్ లో రూ. 4.5 కోట్లు వసూలు చేసింది. పుష్ప అంతకు డబుల్ వసూలు చేస్తుందని అంచనా. చక్కని టికెట్ ధరతో పాటు అదనపు షోలకు అనుమతి లభించడంతో ఊపు కనిపిస్తోంది. పోటీబరిలో ఇంకే ప్రధాన సినిమా లేకపోవడం ప్లస్. అలాగే సీడెడ్ లో అల.. చిత్రం మొదటి రోజు రూ. 3 కోట్లు వసూలు చేసింది. కోస్తాంధ్రలో రూ. 12 కోట్లు వసూలు చేసింది. ఏపీలో టికెట్ ధర కారణంగా పుష్ప భారీ నష్టాన్ని చవి చూడబోతోంది. హైకోర్టు తీర్పు తర్వాత టిక్కెట్ ధరలను పెంచి విక్రయించవచ్చని చాలామంది భావించినా కానీ ఎగ్జిబిటర్లు జాయింట్ కలెక్టర్ల నుండి సమ్మతి తీసుకున్న తర్వాత మాత్రమే టిక్కెట్ ధరలపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలని తీర్పు చెబుతోంది. కాబట్టి మొదటి రోజు అల వైకుంఠపురములో రికార్డును పుష్ప అందుకోవడం కష్టమేనని అంచనా వేస్తున్నారు. అల చిత్రం కర్ణాటకలో రూ. 1.8 కోట్లు.. కేరళలో 28లక్షలు భారతదేశంలోని ఇతర ప్రాంతాల్లో 1.8 కోట్లు ఆర్జించింది. పుష్పకు చక్కని వసూళ్లు దక్కనున్నాయని అంచనా. అమెరికాలో అల చిత్రం ప్రీమియర్ నుండి 809072 డాలర్లు వసూళు చేసింది. స్పైడర్ మ్యాన్ తో పోటీ కారణంగా పుష్ప కేవలం ఐదు లక్షల డాలర్ల లోపునే ఉందని సమాచారం. ఏపీలో ధరల ప్రభావంతో పుష్ప రికార్డులకు ఇబ్బంది ఉంది. నైజాం - అమెరికా సహా ఇతర మార్కెట్ల నుంచి ఈ సినిమా భారీ వసూళ్లను సాధించాల్సి ఉంది. అమెరికాలో ఒమిక్రాన్ ప్రభావం ఎలా ఉండనుంది అన్నదానిని బట్టి అక్కడ కలెక్షన్లు ప్రభావితం కానున్నాయి.

## ప్రాణం పెట్టి సినిమా చేసిన బన్నీకి హ్యాట్సాఫ్..!

'అల వైకుంఠపురములో' తర్వాత అల్లు అర్జున్ నటించిన చిత్రం "పుష్ప". ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరెక్కనున్న ఈ సినిమాలో పుష్పరాజ్ అనే ఊర మాస్ పాత్రలో బన్నీ కనిపించనున్నారు. కూలీగా లారీ డ్రైవర్ గా స్మగ్లర్ గా మూడు కోణాల్లో ఆయన పాత్ర ఉండబోతోంది. సరికొత్త అవతారంలోకి తనను తాను మలచుకోడానికి బన్నీ అంకితభావంతో తీవ్రంగా శ్రమించాడని చిత్ర బృందం చెబుతోంది. పుష్పరాజ్ పాత్రకి తగ్గట్టుగా మారేందుకు అల్లు అర్జున్ చాలా హార్డ్ వర్క్ చేశారు. మేకప్ వేయడానికి రెండు గంటల సమయం పడితే.. దాన్ని తొలగించడానికి అర గంటపైనే పట్టిందని తెలుస్తోంది. అంతేకాదు నిత్యం ఆ క్యారెక్టర్ లో ఉంటూ మ్యానరిజమ్స్ ని పాటిస్తూ ఏడాదికి పైగా కష్టపడ్డారని మేకర్స్ తెలిపారు. సినిమా కోసం ఇంతలా బన్నీ పడిన శ్రమకు కచ్చితంగా బ్లాక్ బస్టర్ అందుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇప్పుడు నిర్మాత నట్టి కుమార్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారునట్టి కుమార్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బన్నీ కి అడ్వాన్స్ కంగ్రాట్స్ చెబుతున్నానని.. 'పుష్ప' కోసం రాత్రి పగలు కష్టపడి ప్రాణం పెట్టి చేశారని అన్నారు. అడవుల్లో స్మగ్లింగ్ చేసే క్లిష్టమైన పుష్పరాజ్ పాత్రను ఒప్పుకొని.. రెండు సంవత్సరాలు షూటింగ్ చేయడం అంటే మామూలు విషయం కాదని.. అలాంటి పాత్రను ఛాలెంజింగ్ గా తీసుకొని చేసినందుకు అల్లు అర్జున్ ని అభినందిస్తున్నాని తెలిపారు. డైరెక్టర్ సుకుమార్ - మైత్రీ మూవీ మేకర్స్ - బన్నీ మేనమామలు ముత్యంశెట్టి బ్రదర్స్ ఎన్నో వ్యయప్రయాసలు పడి 'పుష్ప' సినిమా చేశారు. ఇది 100 శాతం సూపర్ హిట్ సినిమా. ఓపెనింగ్ కలెక్షన్స్ మాత్రం బీభత్సంగా ఉంటాయి అని నట్టి కుమార్ అభిప్రాయపడ్డారు. 'గంగోత్రి' సినిమా నుంచి బన్నీ ప్రతీ దాంట్లో వేరియేషన్ చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. ఫస్ట్ సినిమాకు మాత్రమే అల్లు అరవింద్ కొడుకునని.. చిరంజీవి మేనల్లుడిని అని చెప్పుకున్నారే తప్ప.. రెండో సినిమా నుంచి అల్లు అర్జున్ అని తన పేరు మీదనే ఎదుగుతూ వచ్చాడు అని నిర్మాత తెలిపారు. 'పుష్ప' సినిమా కోసం అల్లు అర్జున్ అడవుల్లో పడిన కష్టానికి హ్యాట్సాఫ్ చెబుతున్నానని.. 'రంగస్థలం' సినిమా స్థాయిలో 'పుష్ప' హిట్ అవుతుందని ఆయన అన్నారు. 'పుష్ప' అని టైటిల్ పెట్టినప్పుడు ఇదేమి టైటిల్ అని అనుకున్నారు. కానీ తర్వాత అది ఎక్కడికో వెళ్ళిపోయింది. ఇప్పుడు అందరూ సినిమా గురించి.. అల్లు అర్జున్ మరియు సాంగ్స్ గురించి మాట్లాడుతున్నారు. సాధారణంగా నేను ఎవరినీ పొగడను. కానీ మంచి అయితే మంచి చెప్పాలి. ఇప్పుడు 'పుష్ప' లో చిత్ర బృందం కష్టం కనిపిస్తోంది అని యూనిట్ మొత్తానికి నట్టి కుమార్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. కాగా సుకుమార్ - అల్లు అర్జున్ కాంబోలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ "పుష్ప" పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించగా.. ఫాహాద్ ఫాజిల్ - సునీల్ - అనసూయ - అజయ్ ఘోష్ - రావు రమేష్ - అజయ్ - ధనుంజయ - అజయ్ - శత్రు కీలక పాత్రలు పోషించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూర్చారు. 'పుష్ప: ది రైజ్' పాన్ ఇండియా స్థాయిలో రేపు శుక్రవారం (డిసెంబర్ 17) విడుదల కాబోతోంది.

## మహేష్ బాబుని ఈ సారి దుబాయ్ లో లాక్ చేశారు




సూపర్ స్టార్ మహేష్ ప్రతీ ఏడాది వెకేషన్ కి వెళుతుంటారు. సినిమా షూటింగ్ లకు గ్యాప్ దొరికిందా ఫ్యామిలీతో కలిసి నచ్చిన ప్రదేశంలో వాలిపోతుంటారు. ప్రతీ ఏడాది సినిమాల షూటింగ్ ల కంటే విహార యాత్రలకే అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు కదా అని ఇటీవల మీలో ఎవరు కోటీశ్వరులు షోలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ని అడగడం తెలిసిందే. అంతగా ఫారిన టూర్ లకు ప్రాధాన్యతనిచ్చే సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ఏడాది న్యూఇయర్ వేడుకలని బూతల స్వర్గంగా భావించే దుబాయ్ లో సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. అంటే సూపర్ స్టార్ ఈ న్యూ ఇయర్ కి అక్కడ లాక్ అయ్యారన్నమాట. ప్రస్తుతం ఒంటరిగా స్పెయిన్ లో వున్న మహేష్ బాబు అక్కడ తన పని పూర్తయిపోగానే అక్కడి నుంచి నేరుగా దుబాయ్ వచ్చేస్తారట. మహేష్ దుబాయ్ చేరుకున్నాక ఆయన భార్య నమ్రత పిల్లలు గౌతమ్ సితారతో కలిసి దుబాయ్ కి చేరుకుంటుందని తెలిసింది. ప్రతీ ఏడాది ఏదో ఒక దేశానికి ఫ్యామిలీతో కలిసి ప్రత్యేకంగా వెకేషన్ కి వెళ్లే మహేష్ ఈ ఏడాది వెకేషన్ కోసం దుబాయ్ ని ఎంచుకున్నారట. స్పెయిన్ లో ఇటీవలే మహేష్ కు మోకాలి సర్జరీ జరిగింది. 2017 లో ఏ.ఆర్. మురుగదాస్ రూపొందించిన స్పైడర్ చిత్రంలో మహేష్ నటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ లో మహేష్ మోకాలికి గాయమైంది. అప్పటి నుంచి అది బాధపెడుతుండటంతో రీసెంట్ గా దానికి సంబంధించిన సర్జరీని స్పెయిన్ లో చేయించుకున్నారు. కొన్ని రోజుల విశ్రాంతి అవసరమనిడాక్టర్లు చెప్పడంతో మహేష్ విశ్రాంతి తీసుకోవడానికి స్పెయిన్ నుంచి నేరుగా దుబాయ్ చేరుకుంటారట. అక్కడే ఫ్యామిలీతో కలిసి న్యూఇయర్ ని సెలబ్రేట్ చేసుకుంటారని తెలిసింది. ఆ తరువాతే సర్కారు వారి పాట చిత్రీకరణ లో పాల్గొంటారట. జనవరి మొదటి వారంలో దుబాయ్ నుంచి మహేష్ హైదరాబాద్ తిరిగి వస్తారని ఆ తరువాతే పరశు రామ్ తో చేస్తున్న సర్కారు వారి పాట చిత్రీకరణ లో పాల్గొంటారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## సమంత స్పెషల్ సాంగ్‌పై పెరుగుతున్న వివాదం.. అదే కారణం..!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, రష్మిక మందన్నా హీరోయిన్‌గా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ "పుష్ప". డిసెంబర్ 17వ తేదిన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో సమంత ఐటం సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పాటకు అన్ని భాషల్లో అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది కానీ అదే రేంజ్‌లో వివాదాలు కూడా చుట్టుముడుతున్నాయి. ఇప్పటికే ఈ పాటపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ పురుషుల సంఘం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ పాటపై తమిళనాడులోని పురుష సంఘం కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. 'మగవాళ్ల బుద్దే వంకర బుద్ధి" అనే లిరిక్స్ పాటలో ఉన్నాయని, ఈ పాటను తొలగించకుంటే సమంత, పాట ఆలపించిన ఆండ్రియా, గేయరచయిత వివేకా, సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్‌పై కేసు పెడతామని హెచ్చరించింది. తెలుగులో ఈ పాటను చంద్రబోస్ రాయగా, తమిళంలో వివేకా రాశారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989